నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శుక్రవారం | జనవరి 12, 2024 | www.navatelangana.com

పట్టభద్రుల ఎన్నికల జాబితాను పక్కాగా సిద్ధం చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

పట్టభద్రుల ఎన్నికల జాబితాను పక్కాగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఈఆర్‌ఓలతో కలసి ఏఈఆర్‌ఓ లకు పట్టభద్రుల ఎన్నికల జాబితాపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎన్నికల నేపద్యంలో సంబంధిత అధికారులు ఎలక్ట్రోల్ రోల్ తయారు చేయడంలో అంకితభావంతో పని చేయాలని పట్టభద్రులు ఫామ్ 18 ద్వారా ఆన్లైన్ ఆఫ్ లైన్ లో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోన్న వాటిని పెండింగులో ఉండకుండా ఎప్పటికపుడు క్లియర్ చేయాలన్నారు. ప్రతి మండలానికి డిసిగ్నేటెడ్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని, ఫైనల్ ఓటర్ డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఏప్రిల్-04,2024 న విడు దల చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వరంగల్ఆర్డిఓవాసుచంద్ర, నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి, డీఎల్ ఎంటీ పట్టాభి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలి



నవతెలంగాణ-కాశిబుగ్గ

మిర్చి రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని తెలంగాణ రైతుసంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఓర్సు ఇంద్రసేన విజ్ఞప్తి చేశారు. గురువారం రైతు సంక్షేమ సమితి ప్రతినిధులు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఇంద్రసేన మాట్లాడుతూ మిర్చి రైతులకు గిట్టుబాటు ధరలేక పెట్టిన పెట్టుబడులు రాక రైతు కుటుంబాలు ఆర్థికంగా చిదిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది మిర్చిధర క్వింటాకు రూ.25వేలు ఉండగా ప్రస్తుతం క్వింటా రూ.10వేలకె వ్యాపారు లు అడుగుతున్నట్లు రైతులు తమ దృష్టికి తీసుకు వచ్చినట్లు ఇంద్రసేన తెలిపారు. రైతుల ఇబ్బందులను తొలగించుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంక్షేమ సమితి నాయకులు లింగనాయక్, నరసింహ, ప్రభు, సూర్య కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీల కోసం ఉమ్మడి వరంగల్ నేతల యత్నం

- తెరపైకి 'వేం నరేందర్‌రెడ్డి'

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ పదవులకు ఈ నెల 29న ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. సీఎం రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు కావడమేకాకుండా, శాసనసభ ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశించకుండా పార్టీ విజయానికి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కార్యక్రమాలకు సమన్వయకర్తగా పార్టీ వ్యవహారాలను చక్కదిద్దడంలో 'వేం' కీలక పాత్ర పోషించారు. బిఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డిలు ఎమ్మెల్యేలుగా గెలవడంతో ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలో ఈ రెండు ఎమ్మెల్సీ పదవులు కూడా కాంగ్రెస్ పార్టీకిదక్కేఅవకాశముంది. ఒక ఎమ్మెల్సీ ముస్లిం మైనార్టీలకు దక్కే అవకాశముందని, మరొకటి పార్టీ విజయానికి కృషి చేసిన నేతలకు దక్కే అవకాశముందని ప్రచారం జరుగుతుంది.

ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు వేం నరేందర్‌రెడ్డి పేరు బలంగా వినిపిస్తుంది. సీఎం రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా వుండడమే కాకుండా శాసనసభ ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశించకుండాపార్టీ విజయానికి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రచార కార్యక్రమాలను సమన్వయం చేస్తూ పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించారు. ముందు నుండి 'వేం'కు ఎమ్మెల్సీ పదవినిచ్చి మంత్రి పదవి ఇస్తారన్న ప్రచారంపార్టీ శ్రేణుల్లో వుంది. తొలుత ఒక్కటే ఎమ్మెల్సీ కాంగ్రెస్‌కు దక్కుతుందని భావించినా, ఎన్నికల సంఘం రెండు వేర్వేరు నోటిఫికేషన్లు జారీ చేస్తుండడంతో రెండు ఎమ్మెల్సీ స్థానాలు కాంగ్రెస్ పార్టీకే దక్కనున్నాయి.

తెరపైకి 'వేం'..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివాదరహితుడిగా పేరున్న టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి పేరు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వినిపిస్తుండడంతో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోరుగాప్రచారం జరుగుతుంది. సీఎం, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా 'వేం'కు పేరుంది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లోనూ పార్టీ టికెట్ ఆశించకుండా టిపిసిసి అధ్యక్షులు ఎ. రేవంత్‌రెడ్డి ప్రచార కార్యక్రమాలను సమన్వయం చేస్తూ పార్టీ విజయానికి కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో 'వేం'కు ఎమ్మెల్సీ పదవినిచ్చి మంత్రి పదవినిస్తారన్న ప్రచారం పార్టీ శ్రేణుల్లోబలంగా వుంది. ఏదేమైనా ఈనెల 29న ఎమ్మెల్సీ ఎన్నికలుండడంతో మరోసారి 'వేం' పేరు ప్రచారంలోకి వచ్చింది.

ఎమ్మెల్సీల పదవుల కోసం.. నేతల ప్రయత్నాలు

ఎమ్మెల్సీ పదవులను పలువురు నేతలు ఆశిస్తున్నారు. శాసనసభ ఎన్నికల్లో టికెట్‌నాశించి భంగపడడ నేతలతోపాటు, పోటీ చేసి ఓడపోయన నేతలు సైతం ఎమ్మెల్సీ పదవులను ఆశిస్తున్నారు. ముస్లిం మైనార్టీల నుండి పోటీచేసి ఓడిపోయిన షబ్బీర్ అలీ, ఫిరోజ్‌ఖాన్‌లు ఎమ్మెల్సీ పదవిని ఆశిస్తున్నారు. బిసి సామాజిక వర్గాల నుండి మధుయాష్కీ, అంజన్‌కుమార్ యాదవ్, మహేశ్‌కుమార్ గౌడ్, ఎస్సీ సామాజిక వర్గం నుండి అద్దంకిదయాకర్ తదితరుల పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. ఇదిలావుంటే ఉమ్మడి వరంగల్ జిల్లాలో శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయడానికి పార్టీ టికెట్ దక్కని పరకాల కాంగ్రెస నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇనుగాల వెంకట్రాంరెడ్డి, వర్ధన్నపేట కాంగ్రెస నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, పశ్చిమ నియోజకవర్గంలో టికెట్ ఆశించి భంగపడ్డ జంగా రాఘవరెడ్డి తదితరులు సైతం ఎమ్మెల్సీ పద విని ఆశిస్తున్న వారిలో వున్నారు. ఏదేమైనా నేతలు అధికంగా వుండ డంతో ఎమ్మెల్సీ పదవులు ఎవరిని వరిస్తాయోనన్న ఉత్కంఠ పార్టీలో నెలకొంది.

బంగారం తాకట్టుకు వెళ్తూ...అనంత లోకాలకు

- ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు

నవతెలంగాణ-రాయపర్తి



వ్యవసాయాన్నే జీవన ఆధారంగా చేసుకుని బతుకు బండిని లాగేస్తున్న వ్యక్తి పంట పెట్టుబడికి డబ్బులు లేకపోవడంతో ఇంట్లో ఉన్నటువంటి బంగారాన్ని తాకట్టు పెట్టడానికి కొడుకుతోపాటు ద్విచక్ర వాహనంపై వెళ్తూ క్షణకాలంలో రోడ్డు ప్రమాదానికి గురికావడంతో ఆడుతూ పాడుతూ అల్లరి చేసే బాలుడు విగత జీవిగా మారిన ఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానికుల వివరాల మేరకు... మండలంలోని పాన్యనాయక్ తండాకు చెందిన జాటోత్ రమేష్‌తనకు ఉన్న 4 ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్నాడు. రెండురోజుల్లో నాటు పని ఉండగా డబ్బులు లేకపోవడంతో ఇంట్లో ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టడానికి కొడుకు యాకేష్‌ను (6) తీసుకొని ఖమ్మం-వరంగల్ జాతీ య రహదారి మీదుగా ద్విచక్రవాహనంపై రాయపర్తికి వెళ్తుండగా మైలారం గ్రామ శివారులో తొర్రూర్ నుండి వరంగల్ వైపు వెళ్తున్న కారు అతివేగంగా ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి ఢీకొట్టడంతో రమేష్‌కు, యాకేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఇద్దరిని ప్రైవేట్ వా హనంలో హుటాహుటిన వరంగల్ ఎంజీఎంకు తరలించి చికిత్స అందిస్తుండగా యాకేష్ మృతి చెందాడు. రమేష్‌ను అత్యవసర చికిత్స విభాగంలో చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. బాలుడు యాకేష్ తొర్రూరు పట్టణంలో ఆర్యభట్ట పాఠశాలలో 1వ తరగతి చదువుతున్నట్లు తెలిపారు. బాలుడిమృతితో కుటుంబ సభ్యులు గుండెలవిసేలా విలపిస్తున్నారు. రమేష్ భార్య సింధు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

హైకోర్టుకు భూముల కేటాయింపుపై ఆందోళన

- జీఓ నెం.55 రద్దుకు వ్యవసాయ విద్యార్థుల డిమాండ్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాయలయానికి చెందిన వంద ఎకరాలను రాష్ట్ర హైకోర్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడాన్ని వ్యవసాయ కళాశాల విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. హైకోర్టు నిర్మాణానికి 100 ఎకరాల భూమిని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 55ను రద్దు చేయాలని శుక్రవారం వరంగల్ ఆరేపల్లిలోని వ్యవసాయ కళాశాల విద్యార్థులు భారీ ప్రదర్శన చేసి నిరసన తెలిపారు. ఈ జీవో రద్దు చేసే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయంలో భూకేటాయింపుకు వ్యతిరేకంగా విద్యార్థులు దీక్షలకు దిగారు. వీరికి సంఘీభావంగా హన్మకొండ ఆరేపల్లిలో విద్యార్థులు నిరసనకు దిగారు.

రాష్ట్రహైకోర్టు నిర్మాణానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన 100 ఎకరాల భూములను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యవసాయ కళాశాల విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు నిర్మాణానికి రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ యూనివర్సిటీ భూముల్లోని వంద ఎకరాలకే కేటాయించింది. ప్రభుత్వం కేటాయించిన 100 ఎకరాల్లో జీవ వైవిధ్యపార్క్ (బయోడైవర్సిటీపార్క్)కు చెందిన 60 ఎకరాల భూములుండడం పట్ల విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో 260 జాతుల మొక్కలు, వృక్షాలతో పాటు 80 వృక్ష, ఔషధ జాతు లు, 100 ఏకవార్షిక మొక్కలు, 80 తీగజాతులు, అరుదైన వృక్ష, జంతు జాతులున్నాయన్నారు. ఈ పార్క్‌భూములను హైకోర్టుకు కేటాయిస్తే ఈ జాతులు అంతరించి పోవడమే కాకుండా సుమారు 60 ఏళ్ల కృషి నిర్వీర్యరమవుతుందని విద్యార్థులు వాపోయారు.

ఈ జాతు లకు చెందిన విత్తనాలను తూర్పు కనమలు, శేషాచలం, అరకు, మధ్యప్రదేశ్, వంటి ప్రాంతాల్లోని దట్టమైన అడవుల నుండి సేకరించడం జరిగింది. వ్యవసాయ పరిశోధనలకు అవసరమైన ఎన్నో ఆరోమేటిక్ ప్లాంట్స్, మెడిసినల్ ప్లాంట్స్ ఈ భూముల్లో వున్నాయని విద్యార్థులు తెలిపారు.ఇలాంటి మొక్కలున్న ఆ భూములను హైకోర్టు నిర్మాణానికి కేటాయించడం వల్ల వ్యవసాయ పరిశోధనలకు తీవ్ర విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఆరేపల్లిలో విద్యార్థుల భారీ ర్యాలీ.. ఆందోళన

వరంగల్‌లోని ఆరేపల్లిలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు రాజేంద్రనగర్‌లో జీవో 55కు వ్యతిరేకంగా దీక్ష చేపట్టిన విద్యార్థులకు సంఘీభావంగా శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించి ఆందోళనకు దిగారు. ఉదయం 10గంటలకు ప్రారంభమైన ప్రదర్శన క్యాంపస్‌లోనే మధ్యాహ్నం 12.00 గంటల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జీవో 55ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పరిశోధనలకు విఘాతం కలిగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం వుందని విద్యార్థులు ఆరోపించారు.

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఇప్పటికే రాజేంద్రనగర్‌లోని యూనివ ర్సిటీలో విద్యార్థులు ఆందోళనను ప్రారంభించారని, వారికి సంఘీభావంగానే ఈ ప్రదర్శన నిర్వహించినట్లు విద్యార్థి భర త్ 'నవతెలంగాణ'కు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పునసమీక్షించే వరకు ఈ పోరాటం ఆగదన్నారు.

అరుదైన జాతులు అంతరించే ప్రమాదం :

భరత్, విద్యార్థి

రాష్ట్ర ప్రభుత్వం రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని 100 ఎకరాల భూములను హైకోర్టు నిర్మాణానికి కేటాయించడం వల్ల బయోడైవర్సిటీ పార్క్‌లోని అరుదైన మొక్కలు, జంతు జాతులు అంతరించే ప్రమాదం ఏర్పడింది. ఎన్నో దశాబ్దాలుగా ఈ పార్క్‌లో చేస్తున్న పరిశోధనలు కుంటుపడే పరిస్థితి వుంది. హైకోర్టు నిర్మాణానికి ఇతర ప్రాంతాల్లో భూములను కేటాయించి బయో డైవర్సిటీ పార్క్‌ను పరిరక్షించాలి.

రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు నిర్మాణానికి యూనివర్సిటీ భూములను కేటాయిస్తూ జారీ చేసిన జీవో 55ను వెంటనే రద్దు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తాం.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

- వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ జిల్లా పరిధిలో ఆసుపత్రుల యాజమాన్యాలు పిసిపిఎన్‌డిటి చట్టానికి వ్యతిరేకంగా గర్భస్థ పిండలింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆసుపత్రుల యాజమాన్యాలను హెచ్చరించారు. కలెక్టర్ అధ్యక్షతన గర్భస్థ పూర్వ గర్భ లింగ నిర్ధారణ పరీక్షల చట్టం 1994 రూల్స్ 1996 పైన డిస్టిక్ లెవెల్ మల్టీమెంబర్ అప్రోపియేట్ అథారిటీ కమిటీ సమన్వయ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రుల యాజమాన్యం, లింగనిర్ధారణ పరీక్షలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, పిసిపిఎన్‌డిటి యాక్టివ్ ప్రకారం వారిని శిక్షించడం జరుగుతుందని, ప్రోత్సహించిన వారితో పాటు కుటుంబ సభ్యులను కూడా చట్టపరంగా శిక్షించి జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు.

ఆసుపత్రి యజమాన్యం చట్టాన్ని ఉల్లంఘిస్తే హాస్పిటల్ సీజ్‌చేసి చేయడంతో పాటు వారి డిగ్రీ సర్టిఫికెట్ రద్దుకు సిఫారసు చేయబడుతుందని తెలిపారు. నేటి సమాజంలో మగ పిల్లలతో పాటు ఆడపిల్లలు అన్నిరంగాల్లో రాణిస్తున్నా ఈ తరుణంలో ఒకడాక్టర్ అయి ఉండి ప్రాణాన్ని నిలబెట్టాలిగాని, ప్రాణాన్నితీయడం దురదృష్టకరమని ఎవరైనా అక్ర మ మార్గంలో స్కానింగ్‌లు నిర్వహిస్తూ అబార్షన్లకు పాల్పడుతున్నారని, ఆడపిల్లల నిష్పత్తి తగ్గేందుకు చేస్తున్న చ ర్యలు క్షమించరానివని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడ పిల్లల నిష్పత్తి రోజురోజుకు త గ్గుతున్న దృష్ట్యా వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేకశ్రద్ధ వహించి ఆడపిల్లల నిష్పత్తి పెరిగేందుకు గ్రామస్థాయిలో, మండల స్థాయిలో, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య ఆరోగ్య శాఖను ఈ సందర్భంగా ఆమె ఆదేశించారు.

అనంతరం రెండవ అడిషనల్ అండ్ సెషన్స్ జడ్జి సత్యేంద్రనాథ్ మాట్లాడుతూ జిల్లాలోఉన్న ఆసుపత్రులను ఎప్పటికప్పుడు తనిఖీ నిర్వహించి అక్రమంగా లింగనిర్ధారణకు పాల్పడితే వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని న్యాయస్థానాలు శిక్షలు విధిస్తాయని తెలిపారు. ప్రతి స్కానింగ్ సెంటర్‌ను పర్యవేక్షించి లింగ నిర్ధారణకు పాల్పడుతున్న వారిని గుర్తించి వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో తెలిపారు. ప్రతి స్కానింగ్ సెంటరు రెన్యువల్ చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వోలులు డాక్టర్ గోపాల రావు, ప్రకాష్ ,ఫస్యుద్దీన్ , వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్ , రాజ్ కుమార్, నవీన్, నాగరాజు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సమస్యల సాధనకు కృషి

- క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ముదిరాజ్‌ల సమస్యల సాధనకు ఎప్పుడు ముందంజలో ఉంటానని క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు. హనుమకొండ చౌరస్తాలోని మెపా రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశానికి ప్రజా గొంతుక ప్రజల మనిషి టీవీ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న హాజరుకాగా మెపా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ సాదరంగా స్వాగతం పలికి నూతన కమిటీని పరిచయం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ మన మెపా తదుపరి కార్యాచరణ కార్యక్రమాలు మన ముదిరాజుల ప్రధాన సమస్యల గురించి క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న తో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ మన ముదిరాజుల తరుపున ప్రభుత్వం దగ్గర, తన గొంతుక ఇంతకుముందు లాగానే వినిపిస్తానని, మన సమస్యల సాధన కోసం మనతో పాటే తాను కూడా ఎప్పుడూ ముందుంటానని మాటిచ్చారు.అదే విధంగారాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం,మన ముదిరాజుల్లో ఉన్న పట్టభద్రులు అందరూ కూడా ఓటు హక్కు నమోదు చేసుకొని, ఓటు హక్కు ని వినియోగించుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో మెపా తెలంగాణ కమిటీ సభ్యులు పెండెం మధుసూదన్, డాక్టర్కట్ల శ్రీనివాస్, బాలబోయిన రమాదేవి, భయ్యా అశోక్, కొత్తగట్టు సంగీత, కొండబోయిన పద్మ, కొండబోయిన ప్రణయ్, బీస రమేష్, మల్లిక్ , ఎం వి కే బుర్రి సంపత్, పులి రాజేష్,అల్లం వేణుమాధవ్, కొత్తగట్టు కష్ణస్వామి, గూళ్ళ సత్తయ్య,పోలిరెడ్డి సత్తయ్య, జోరు వెంకటస్వామి, తౌటి సమ్మయ్య, బోళ్ళ సదానందం తదితరు పాల్గొన్నారు.

పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో నిధుల గోల్‌మాల్

- ఇంటి పన్నులు, బర్రెల వేలం డబ్బులు స్వాహా చేసిన వైనం
- డీపీఓకు ఫిర్యాదు చేసిన సర్పంచ్ లకావత్ సమ్మక్క
- విచారణ చేపట్టిన డిఎల్‌పీవో ప్రభాకర్



నవతెలంగాణ-రాయపర్తి

కంచె చేను మేసిన చందంగా ఉంది మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి తీరు గ్రామపంచాయతీ నిధుల వినియోగంపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టవలసిన కార్యదర్శి కళ్ళు మూసుకొని పిల్లిపాలు తాగిన విధంగా గ్రామపంచాయతీ నిధులను స్వాహా చేయడంతో గ్రామ సర్పంచ్ లకావత్ సమ్మక్క వరంగల్ డిపిఓకు ఫిర్యాదు చేయగా గురువారం డీఎల్‌పీఓ ప్రభాకర్, ఎంపీఓ రాంమ్మోహన్ గ్రామపంచాయతీని సందర్శించారు. కార్యదర్శిని అధికారులు గ్రామపంచాయతీ రికార్డులను అడగగా క్యాష్ బుక్, ఇంటిపన్ను రశీదు బుక్, జిపితీర్మాన రిజిస్టర్, మినిట్స్ బుక్ వంటివి ఇంటి దగ్గర ఉన్నావని సమాధానం తెలుపడంతో అధికారులు చేసేదేమీ లేక కార్యదర్శితో రాతపూర్వకంగా పత్రం రాయించుకొని ఉన్నటువంటి రికార్డులను తీసుకొని వెళ్లారు. మిగతా రికార్డులను తదుపరి రోజున ఎంపీడీఓ కార్యాలయానికి తీసుకురావాలని ఆదేశించారు.

అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ డిజిటల్ సైన్‌తో గ్రామపంచాయతీ తీర్మానాలు, రికార్డు చేసిన బిల్లుల వివరాలు లేకుండా డబ్బులు డ్రా చేస్తుందని తెలిపారు. గ్రామస్తులు చెల్లించిన ఇంటి పన్నులు, నల్ల పన్నుల డబ్బులు సుమారు రూ.70 వేలు ఎస్టీఓలో జమ చేయకుండా సొంత ప్రయోజనాల కోసం వాడుకుందని ఆరోపించారు. జంగిడి బర్రెలను వేలంపాట వేయగా (హరాజు) వచ్చినరూ.60 వేలలు క్యాష్‌బుక్ లో నమోదు చేయకుండా స్వాహా చేసిందని మండిపడ్డారు. గ్రామపంచాయతీ రికార్డులను ఆడిట్ కు పంపిం చడం లేదని ఆడిట్ కు అధికారులు పిలిచిన మొండిగా వ్యవహరిస్తూ రావడంలేదని తెలిపారు.

గ్రామపంచాయతీ రికార్డులను చూస్తే గందరగోళంగా ఉన్నాయని ఇదేంటని అడిగితే తమపైనే కోపంగా మాట్లాడుతుందని బాధను వెళ్లబోసుకున్నారు. గ్రామపంచాయతీ సిబ్బందిని ఈజీఎస్ పనులకు వాడుకుంటూ సిబ్బంది చేసిన పనికి బిల్లులు పెట్టుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని తెలిపారు.

ఇప్పటికైనా అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

స్వచ్ఛభారత్ ఆటో డ్రైవర్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి సింగారపు బాబు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ ఆటో డ్రైవర్ కం ఓనర్స్ లకు ఉద్యోగ భద్రత కల్పించి సక్రమంగా వేతనాలు అందజేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి సింగారపు బాబు అన్నారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గురువారం సీఐటీయూ, జేఏసీ, టీ ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సింగారపు బాబు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ ఆటో డ్రైవర్స్ కం ఓనర్స్ పథకం కింద వరంగల్ మహా నగర సంస్థలో పనిచేస్తున్న కార్మికులం 28 జూలై 2018 ఏడాది లో ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించుటకు స్వచ్ఛ ఆటోల పథకం ప్రవేశపెట్టినారని గుర్తు చేశారు. స్వచ్ఛ ఆటో లను నిరుద్యోగులైన యువ కులకు యాజమాన్య డ్రైవర్ పద్ధతిన తప్పనిస రిగా బ్యాడ్జి నెంబర్ కలిగిన డ్రైవింగ్ లైసెన్స్ అర్హత ఉన్న వారికి మాత్రమే 163 స్వచ్ఛ ఆటోలను కేటాయించినారని తెలిపారు. అప్పటి వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ తీర్మానం ప్రకారం ప్రతి స్వచ్ఛ ఆటో డ్రైవర్ కు 600 ఇండ్ల ను కేటాయించి ప్రతి ఇంటి నుండి రూ. 60 ల చొప్పున యూజర్ చార్జీలుగా తీసుకోవాలని కౌన్సి ర్ తీర్మానం చేసినారు. ప్రతి ఇంటి యజమానులు యూజర్ చార్జీలు చెల్లించకుండా మమ్మల్ని వ్యతి రేకిస్తూ ఇబ్బందులు పెట్టిన గాని విధులు నిర్వ హిస్తూ వచ్చారని, నాటినుండి రెండవ స్టేజి కరోనా వరకు కూడా ప్రాణాలు సైతం లెక్కచేయకుండా నేటి వరకు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు.

ఈ కార్యక మంలో సీఐటీయూ నాయకులు మహేష్, మురళి, బిక్షపతి, జేఏసీ నాయకులు ధర్మరాజు,బొట్ల రమే ష్, రాజరపు భాస్కర్, టీ ఎం అర్ పీ ఎస్ వ్యవ స్థాపక అధ్యక్షుడు బొట్ల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ చర్యలతో తగ్గిన శిశు మరణాలు



నవతెలంగాణ-మట్టెవాడ

మాతా శిశు సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యల వలన శిశు మరణాలు చాలా వరకు తగ్గాయని డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి.సాంబశివరావు పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన నవజాత శిశువు నుంచి 5 ఏళ్లలోపు పిల్లల మరణాలకు సంబంధిం చిన కారణాలపై పిల్లల వైద్య నిపుణులు, గైనకాలజిస్టు లు, ఎస్ పిఎం విభాగం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బందితో కలిసి హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన శిశు సంక్షేమ కార్యక్రమాలు చాలా వరకు ఉత్తమ ఫలితాలను ఇచ్చాయని శిశు మరణాల సంఖ్య గణనీయంగా తగ్గడం మనకు ఉదాహరణగా కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఎం ఎం హెచ్ ఓ డాక్టర్ మదన్మోహన్, డిప్యూటీ డిడిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యాకుబ్ పాషా, గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రసన్నలక్ష్మి, డాక్టర్ భార్గవ్, వాణిశ్రీ, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ ప్రమీల, డాక్టర్ గోపీచంద్, డాక్టర్ ఇష్తి కార్ హేమద్, అశోక్ రెడ్డి, ప్రసన్న కుమార్, రాజ్యలక్ష్మి, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా అత్యంత ప్రమాదం



నవతెలంగాణ-వరంగల్

సమాజంలో మానవ అక్రమ రవాణా అత్యంత ప్రమాదకర సమస్యగా పరిణమిస్తున్నదని దీనిని అధిగమించడానికి అప్రమత్తంగా ఉండవల్సిన అవసరముందని కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాలిటెక్నిక్, వరంగల్ లో ఏర్పాటు చేసిన అవేర్ నెస్ ప్రోగ్రామ్ లో గురువారం డాక్టర్ కావ్య పాల్గొన్నారు. మానవ అక్రమరవాణా సమాజం ఎదుర్కుంటున్న ప్రధాన సమ స్యల్లో ఒకటిగా మారిందని మహిళలను శారీ రక అవసరాలనిమిత్తం ఫ్లెష్‌ట్రేడ్ లాంటి రొంపి లోకి దించుతున్నారని దీనిని అధిగమించడానికి చేపట్టే అప్రమత్త చర్యలను విద్యార్థి దశలోఆకళింపు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ కావ్య హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ కేసిరెడ్డి మాధవి, ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్, డాక్టర్ నటరాజ శేఖర్, డాక్టర్ ప్రియాంక, కళ్యాణ్ పాల్గొన్నారు.

అగ్రంపహాడ్ జాతరను సందర్శించిన డీసీపీ, ఏసీపీ



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలో మినీ మేడారంగా ప్రసిద్ధిగాంచిన ఆగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతరలో పలు ఏర్పాట్ల కోసం వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ, పి రవీందర్, పరకాల ఏసిపీ ఎ.కిషోర్ కుమార్, ఆత్మకూర్ ఇన్‌స్పెక్టర్ డి.రవిరాజు, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డిలు సందర్శించారు. గురువారం తొలుత సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతరలో ముందస్తుగా ఏర్పాట్లు పార్కింగ్ స్థలాల గుర్తింపు, క్యూలైన్లు, భక్తుల వివిధ సమస్యలపై, ఆరా తీశారు. అనంతరం జాతర పూజారులుతో సంప్రదింపులు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బోరిగం స్వామి, సమ్మక్క సారలమ్మ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షం 'నవతెలంగాణ' : ఎస్ఐ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ప్రజల పక్షం 'నవతెలంగాణ' దినపత్రిక అని ఎస్సై గోదారి రాజకుమార్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్లో 'నవ తెలంగాణ' 20024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవతెలంగాణ దినపత్రిక ప్రజల పక్షాన ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, శంకర్, సిబ్బంది సోము నాయక్, సంపత్, రాజు, ఎండి అక్బర్ తదితరులున్నారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ఇగ్నైట్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నగదు పురస్కారం అందుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిని దేవి తెలిపారు. హైదరాబాదులోని జగద్గిరిగుట్ట ఎస్సీ గురుకుల పాఠశాలలో రాష్ట్రస్థాయిలో వ్యాసరచన, ఉపన్యాసం, చర్చ గోష్టి, చిత్రలేఖనం, నత్య, స్పెల్ బీ, క్విజ్, నాటకాలు, కథల్లో హిందీ సీనియర్స్ ఉపన్యాస పోటీలో 9వ తరగతి చదువుతున్న ఎండి. సమీరా, తెలుగు జూనియర్స్ కథలు చెప్పడం విభాగంలో ఏడవ తరగతి చదువుతున్న ఎం. అనూష, క్విజ్ లో ఎనిమిదో తరగతి చదువుతున్న జే.అక్షిత, యూత్ పార్లమెంట్‌లో 9వ తరగతి విద్యార్థిని డి. సహస్రవి పాల్గొన్నారు. క్విజ్‌లో అక్షిత తృతీయ బహుమతి సాధించి గురుకులాల సెక్రెటరీ నవీన్ నికోలస్ చేతుల మీదుగా రూ.5 వేలు నగదు బహుమతి సాధించింది. పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిని దేవి, ఉపాధ్యాయులు అక్షితను అభినందించారు.

ఏకశిలలో కాన్సెప్ట్ స్కూల్లో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ రెడ్డి కాలనీలోని ఏకశిలా కాన్సెప్ట్ స్కూల్ లో గురువారం విద్యార్థుల తల్లులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని రంగురంగుల ముగ్గులువేసి అలరించారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా హరిదాసు వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు సంస్కృతి సంప్రదాయాలను అలవర్చుకోవాలన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల తల్లులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్నా రెడ్డి, ఉపాధ్యాయులు శోభ, పావని, సుమాంజలి, చైతన్య, హరినాథ్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతిసింగారం, పెద్దకొడపాక గ్రామాలలోని సన్రైజ్, శ్రీ వేద పాఠశాలలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు రంగురంగులతో రంగవల్లులు వేసి, పాఠశాలలను అలంకరించి భోగి మంటలు వేసి నత్యాలు చేశారు. సన్రైస్ పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ప్రథమ స్థానంలో మానస, ద్వితీయ స్థానంలో శరణ్య నిలువగా, పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి బహుమతులను అందజేశారు. పతంగుల పోటీలు నిర్వహించారు. అనంతరం సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విజయ్, ఉపాధ్యాయులు వేద, శ్రీవాణి, ప్రియాంక, సల్మా, విద్యార్థులు పాల్గొన్నారు.

షైన్‌లో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-నయీమ్‌నగర్

హంటర్‌రోడ్‌లోని షైన్ స్కూల్‌లో అంగరంగ వైభవంగా గురువారం సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్‌యాదవ్ విచ్చేసి భోగి మంటలను వెలిగించి విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్ట తెలుపుతూ మానసిక ఉల్లాసానికి గాలిపటాల ఎగరవేత ఎంతగానో తోడుపడుతుందని చిన్నారులకు భోగి పనులు పోసి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మూగల రమ, డైరెక్టర్ రాజేందర్, ఐఐటి కోఆర్డినేటర్ మూగల రమేష్ యాదవ్, పాఠశాల ప్రిన్సిపల్ విశాల్, అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

'నవతెలంగాణ' క్యాలెండర్ ఆవిష్కరించిన సీఐ



నవతెలంగాణ-ఆత్మకూరు

నవతెలంగాణ దినపత్రిక లో వచ్చే ప్రతి అక్షరం ప్రజల కోసం అవసరమయ్యే విధంగా ప్రజా సమస్యలను ప్రభుత్వానికి, అధికారులకు తెలియ జేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆత్మకూరు సీఐ డి.రవిరాజు అన్నారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో 'నవతెలంగాణ 2024 క్యాలెండర్' ను సీఐ రవిరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు నేటి సమాజంలో దినపత్రికలు అధికారులకు ప్రజలకు వారధిగా ఉండి సమస్యలను అధికారుల దష్టికి తీసుకువెళ్లే 'నవ తెలంగాణ' పత్రిక పనిచేస్తుందని కొనియాడారు. నేటి సమాజంలో మీడియా పాత్ర కీలకమని సమాజ అభివృద్ధి చేసే విధంగా పత్రికలు పనిచేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పిఏ సి ఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, ఆత్మకూర్ జర్నలిస్ట్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల విజేందర్, ముదిగిరి ఓదెలు, బహుజన ఉద్యమకారులు పెరుమాండ్ల శ్రీనివాస్ నవతెలంగాణ రిపోర్టర్ సయ్యద్‌వలి పాల్గొన్నారు.

గోపాలపురం గుడిసెల కూల్చివేత దుర్మార్గం



- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు
- జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఎం భారీ ధర్నా

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ మండలం గోపాలపురం చెరువుశిఖంలో రెండు సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని నివాసముంటున్న పేదలపై జనవరి 10న అర్ధరాత్రి 1 గంటకు 500 మంది పోలీసులను వెంటబెట్టుకొని జిల్లా అధికార యంత్రాంగం బుల్డోజర్లు, ప్రొక్లైనర్లతో గుడిసెలను కూల్చివేస్తు పేదలని భయాబ్రాంతులకు గురిచేసివిధ్వంసాన్ని సృష్టించడాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పేర్కొన్నారు. గోపాలపురం గుడిసెలను కూల్చివేయడాన్ని నిరసిస్తూ గురువారం ఆర్ట్స్, సైన్స్ ఆడిటోరియం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు గుడిసె వాసులపై ప్రభుత్వ దమనకాండను ఖం డించాలని, పోలీస్ జులుం నశించాలని, సిపిఎం జిందాబాద్, గుడిసెవాసుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 ఏళ్లలో పక్కా ఇండ్లు ఇవ్వక, ఇంటి స్థలం లేక వెలది మంది ప్రజలు చూసి, చూసి విసిగిపోయి నగరంలో అనేక కేంద్రాలలో ప్రభుత్వ భూములలో గత 2 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివాసముంటున్నారు. గత ప్రభుత్వం ఆదుకోకపోవడంతో ప్రజలు బిఆరెస్ పార్టీని ఓడించి, కాంగ్రెస్‌కు పట్టంకట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు లేని వారందరికీ పక్క ఇండ్లు ఇస్తామని ఇచ్చిన హామీని నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే నెల రోజులు తిరగకుండానే పేద గుడిసెవాసులపై ప్రభుత్వం దమన కాండను ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సుదర్శన్ రావు పేర్కొన్నారు.

గోపాలపురం చెరువులో 22 ఎకరాలు భూమి ఉండగా అందులో 12 ఎకరాలను రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, రాజకీయ నాయకులు యదేచ్ఛగా అమ్ముకున్న పట్టించుకోని అధిక్కార యంత్రాంగం నిలువ నీడలేని పేదాలు గుడిసెలు వేసుకొంటే వారిపై పోలీస్ ప్రతాపం చూపడాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన వాగ్దానం మేరకు ఇండ్లు లేని పేదలకు ఇంటి పట్టా తో పాటు, ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. లేకుంటే బిఆర్ఎస్ పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని ఆయన హెచ్చరించారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ బుధవారం అర్ధరాత్రి గుడిసెలను కూలుస్తుండగా అడ్డుకోబోయిన సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి.ఉప్పలయ్య తదితర జిల్లా నాయకులను, గుడిసెవాసులను, మహిళలని చూడకుండా ఈడ్చుకెళ్లి అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. పేదలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని అన్నారు.

సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తా : జిల్లా కలెక్టర్

ధర్నా అనంతరం గుడిసెవాసుల డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని సిపిఎం ప్రతినిధి బందం జిల్లా కలెక్టర్ గారికి అందచేశారు, గోపాలపురం గుడిసెల కూల్చివేతపై కలెక్టర్ గారితో చర్చించగా వారు స్పందిస్తూ పై అధికారుల దష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య, జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, జి.రాములు, డి.తిరుపతి, మంద సంపత్, జిల్లా నాయకులు నోముల కిషోర్, జయశ్రీ, ఓ.సాంబయ్య, వల్లెపు రాజు, కె.కుమార్, అశోక్, యాకయ్య, వెంకటయ్య, లింగమూర్తి, మల్లయ్య, కొమురెల్లి, ఎం.రమ, ఉమా, జగన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణులు క్రమశిక్షణతో పనిచేయాలి : ఎమ్మెల్యే నాయిని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం డీసీసీ భవన్‌లో ఎమ్మెల్సీ, లోక్ సభ ఎన్నికలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అంతకు ముందు ముందు మాజీ ప్రధాని స్వర్గీయ లాల్‌బహదూర్ శాస్త్రి వర్ధంతిసందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్, నల్గొండ ఖమ్మం జిల్లాల పరిధిలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో ఓటుహక్కు కోసం హన్మకొండ జిల్లాలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారు కొత్తగా ఓటుహక్కు నమోదు చేసుకోవాలని, కొత్త ఓటర్‌గా ఆన్‌లైన్‌లో,ఆఫ్‌లైన్‌లో సంబంధిత తహశీల్దార్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని 2023 నవంబ ర్ 1నాటికి మూడేళ్ల ముం దు లోపు డిగ్రీ, డిప్లొమా, తత్సమాన అర్హత కలిగిన పట్టభద్రులు నమోదు చేసుకోవాలని అన్నారు.

కష్ట పడే వారికి పార్టీ పరంగా ప్రత్యేక గుర్తింపు ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహాలను నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎప్పుడు అండగా ఉంటానని చెప్పడం జరిగింది. బిజెపి ప్రఃభుత్వం రామ మందిరం పేరుతో రాజకీయాలు చేస్తోందన్నారు. యువకులకు ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని, నల్ల ధనం , రుణమాఫీ, పేదల ఖాతాలో రూ.20 లక్షలు వేస్తానని మోసం చేశారని, బడుగుబలహీనవర్గాల పార్టీ కాంగ్రెస్‌పార్టీ, రైతుకు వెన్నెముకగా నిలిచిందని దేశంలో, రాష్ట్రంలో అభివద్ధి జరగాలన్న ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. తెలంగాణా ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, అలాంటి కాంగ్రెస్ పార్టీకి మనం పూర్వ వైభవం తీవాలంటే ఈ సారి మనం కాంగ్రెస్ పార్టీని కేంద్రం అధికారంలోకి తీసుకు రావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో టిపీసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, కార్పోరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్‌యాదవ్, పోతులశ్రీమాన్, సయ్యద్ విజయశ్రీ రజాలి, వేముల శ్రీనివాస్, మామిండ్ల రాజయ్య యాదవ్, చీకటి శారద ఆనంద్, నెక్కొండ కల్పన కిషన్, మాజీ కార్పొరేటర్లు ఎ.నాగరాజు, తాడిశెట్టి విద్యాసాగర్, రవీందర్ వీరగంటి, నసీం జాహన్, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజ్ ఉల్లా ఖాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా డాక్టర్‌సెల్ చైర్మన్ డాక్టర్ శ్రవణ్, ఎస్. సి డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ. డాక్టర్ పులి అనిల్, గుంటి స్వప్న, బండారి జనార్ధన్, పులి రాజు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాలి

- మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ జాయింట్ సెక్రెటరీ హీనఉస్మాన్



నవతెలంగాణ-శాయంపేట

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పథకాలు ప్రతి పేదవాడికి అందించాలనేది దేశ ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యమనీ మినిస్ట్రీఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ జాయింట్ సెక్రెటరీ హీనా ఉస్మాన్ అన్నారు. మండలంలోని ఆరెపల్లి గ్రామంలో గురువారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రెటరీ హీనా ఉస్మాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ లీడ్ మేనేజర్ శ్రీనివాస్, బ్యాంక్ మేనేజర్ చక్రధర్, ఆదిరెడ్డి భారత్ గ్యాస్ ప్రొప్రైటర్ దుంపల తిరుపతిరెడ్డి , ఎస్‌పీ హనుమంత్, సబ్ పోస్ట్ మాస్టర్ జీవన్రావు, పీహెచ్‌సీ వైద్యాధికారి సాయికష్ణ, వెటర్నరీ డాక్టర్‌సునీల్, అగ్రికల్చర్ ఏఈఓ అర్చన పాల్గొన్నారు.

రైతుబంధు రుణ కాల పరిమితిని పెంచాలి



నవతెలంగాణ-కాశిబుగ్గ

వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అమలు చేస్తున్న రైతుబంధు పథకం ద్వారా రైతులు తీసుకున్న రుణం పై వడ్డీని మాఫీ చేసి, రుణ కాల పరిమితి గడువు పెంచాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీని వాస్ వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయికి విజ్ఞప్తి చేశారు. గురువారం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతు సంఘాల ప్రతినిధులు హైదరాబాదులో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీ బాయి, వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి రఘునందన్ రావులను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెస్పీ కన్న తక్కు వ ధరలకు అమ్ముకొని రైతు నష్ట పోకుండా ఆదుకోవడం కోసమే రైతుబంధు పథకం ఉద్దేశం అయినప్పుడు రైతులు తమ పంటకు పెట్టుబడి అందించాలన్నారు. కార్యక్ర మంలో రైతు సంఘం సలహాదారు ప్రొఫెసర్ యాదగి రి ఆచార్యులు, ప్రతినిధులు రే ముడల దామోదర్ రెడ్డి, పోశాల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

బిల్కీస్‌భాను దోషులను వెంటనే అరెస్ట్ చేయాలి

- ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల



నవతెలంగాణ-మట్టెవాడ

గుజరాత్లో మిల్క్ సుభానోపై 11 మంది దుండగులు ఆర్ఎస్ఎస్ బజ్ రంగ ధల్ ముకలు అతికిరాతకంగా జరిపిన విశ్రుంకల దాడి, సామూహిక అత్యాచారంపై 11మంది దోషులను మళ్లీ జైలుకే పంపాలని భారతదేశ అత్యున్నత న్యాయస్థానంసుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మహిళా లోకం హర్షిస్తుందని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నమాల అన్నారు. గురువారం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఖిలా వరంగల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఏరియా కార్యదర్శి కాంపెల్లి అనిత అధ్యక్షతన కిలా వరంగల్ లోని అంబేద్కర్‌కూడలిలో నిరసన, ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి నలిగంటి రత్నమాల పాల్గొని మాట్లాడుతు మనదేశంలో న్యాయం ఇంకా సజీవంగానే ఉందని దోషులు ఎంతటి వారైనా చట్టం తన పని తను చేస్తుందని రుజువు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును భారతజాతి పౌరులు మహిళా లోకం సుప్రీమ్ కోర్టుకుకతజ్ఞత తెలియజేస్తుందన్నారు. బిల్‌కిస్‌బానో దోషులకు యవత్ జీవ కారాగార శిక్ష విధిస్తూ మహారాష్ట్ర కోర్టు తీర్పునిచ్చిందనీ ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు దీన్ని సమర్థించింది కానీ గుజరాత్ బిజెపి ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ దోషులకు క్షమాభిక్ష 2023 సం ము ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా దోషులను విడుదలచేసి వారికి బాణాసంచాలు పేల్చుతూ పండగలు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇటీవల సుప్రీం కోర్టు బిల్ కిస్ భాను దోషులను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని తీర్పునిస్తే గుజరాత్ ప్రభుత్వం దోషులను కలుగులో దాచి ఉంచడం ఇంకా మహిళల్ని అభద్రతా భావానికి గురిచేయడమేనన్నారు. ఒకవైపు ప్రధాని మోడీ ప్రభుత్వం బేటి బచావో. బేటి పడావో నినాదాలు చేస్తూ మరోవైపు ఆడపిల్లలపై అత్యంత దారుణాలకు తెగబడుతున్న దోషులను వెనకేసుకు రావడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా గుజరాత్ బిల్ కిస్ బాను దోషులను సుప్రీంకోర్టు తీర్పు మేరకు వెంటనే జైలుకు పంపాలని లేదంటే మహిళాలోకం వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి సరియైన గుణపాఠం చెబుతుందని. దోషులను జైలుకు పంపే వరకు దేశ వ్యాప్త పోరాటాలు ఉదతం చేస్తామన్నారు ఈ నిరసన ధర్నాలో జయ. శ్రావణి, సరోజన, రమ, ఎస్.సాల్మన్, బన్నీ విజయ, భవాని, తదితరులు పాల్గొన్నారు.

చీర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిళ్లు పంపిణీ

నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నవిద్యార్థులకు చీర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తిని అశోక్ గౌడ్ మధురవాణిలో ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు వాహనసౌకర్యంలేకుండాపాఠశాలకు రావడానికి ఇబ్బందులు పడుతున్న నిరుపేద విద్యార్థులకు గుర్తించిఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిలను అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులను ఉపాధ్యాయులు, ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఆకుల కీర్తి కుమార్, హిమబిందు, అశోక్ గౌడ్, కందిక శిల్ప, ముదురుకోళ్ల సంపత్, అనిల్ కుమార్, అరుణ్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, సూరయ్య, భాస్కర్ రెడ్డి, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.



ఆడిటర్ ఇంట్లో చోరీ కలకలం

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ పోలీస్ డివిజన్ లోని మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కలకలం రేపింది. మట్టేవాడ ఎస్సై నవీన్ అందించిన వివరాల ప్రకారం రామన్నపేట సంతోష్ మాత ఆలయం వద్ద అమెరికాలో స్థిరపడిన ఆడిటర్ రాజేంద్రప్రసాద్ నివాసం ఉండగా అతను అమెరికాలో గత కొన్ని నెలలుగా ఇల్లుకు తాళం వేసి ఉంటుంది. ఈ క్రమంలో గురువారం తాళం వే సిన ఇల్లు తాళం పగల కొట్టిన దొంగలు బీరువాను పగల కొట్టి అందులో వస్తువులను చందన వందరగా పడవేసి పరారయ్యారు. ఎప్పుడు తాళం వేసి ఉన్న ఇల్లు తలుపులు తీసి ఉండడంతో పాటు వస్తువులు చిందర వందరగా పడి ఉండడం ఇంటి పక్కన ఉన్న స్థానికులు గమనించి పోలీసులకు, ఆడిటర్ రాజేంద్రప్రసాద్ బంధువులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి పోలీస్ జాగిలాలతో దొంగల జాడను పసిగట్టే తనిఖీలు నిర్వహించారు.

రంగంలోకి దిగిన క్లూస్ టీం సాక్షాలను సేకరించారు. చోరీకి సంబంధించిన సంఘటనలో ఇంటికి సంబంధించిన యజమానులు వారి సంబంధించిన దగ్గర్లో లేకపోవడంతో విలువైన వస్తువులు ఏమైనా పోయాయా లేదా అన్న విషయం పై పోలీసులు ఒక నిర్ధారణకు రాకుండా ఉన్నారు అమెరికాలో ఉన్న రాజేంద్రప్రసాద్ ను సంప్రదించి వివరాలు ఆరా తీసే పనిలో పోలీసులు నిమగ్నమై ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని కూనూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన ఆరుగురు విద్యార్థులు 67వ ఎస్‌జిఎఫ్‌ఐ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల పీఈటీ యాదగిరి తెలిపారు. ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు రామగిరి చరణ్ తేజ, కస్తూరి భాను, శనబోయిన పూజిత, సుతారి రిషిత, చిదురాల శృతి, దాట్ల అక్షయ ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రధానో పాధ్యాయులు పర్వేజ్ , ఉపాధ్యాయులు అభినందించారు. వరంగల్ నగరంలోని ఓ సిటీలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్ బాబు, చంద్రమోహన్, రవి, గిరిజ, ప్రభాకర్, స్వరూపరాణి, రాజేందర్, వేణు, విజయశ్రీ, సిరాజ్, కరుణశ్రీ, శంకర్, ఉమా, శ్రీనివాస్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

నేటి నుంచి 16వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

- జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి



నవతెలంగాణ- స్టేషన్‌ఘనపూర్

16వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు కడియం ఫౌండేషన్ సహకారంతో గ్రామంలోని స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో మండలంలోని చాగల్లు గ్రామంలో నేటి నుంచి నిర్వహించనున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కబడ్డీ ఆటతో యువతను ప్రోత్సహిస్తూ, మట్టిపై ఆడిన ఆట, మాట్ పైకి తెచ్చిన ఘనత కబడ్డీ అసోసియేషన్ దని వివరించారు. 50యేండ్ల నుంచి క్రీడను ప్రతీ ఏటా నిర్వహిస్తున్నామని అన్నారు. 16 ఏండ్లుగా రాష్ట్రస్థాయి పోటీలు చాగల్‌లో జరుపుతున్నామని అన్నారు. ఇక్కడ తలపడిన క్రీడాకారులు జాతీయ, రాష్ట్ర స్థాయి అలాగే స్పోర్ట్స్ కోటాలో కీర్తి ఘడించారని అన్నారు. ఈక్రీడల్లో సుమారుగా 100కు పైగా జట్లు తలపడనున్నట్లు పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపొందిన జట్లకు కడియం ఫౌండేషన్ సహకారంతో మొదటి, రెండవ బహుమతి రూ.60వేలు, రూ. 40వేలు, 3వ బహుమతి రఘునాథపల్లి మాజీ జెడ్పిటీసీ రూ.30వేలు, 4వ బహుమతి కందుల రేఖా గట్టయ్య రూ.20వేలు, 5వ బహుమతి అంబటి సత్యనారాయణ రాజు రూ.15వేలు, 6వ బహుమతి తోట కిరణ్ రూ.10వేలు దాతల సహకారంతో అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు ఆటలు ముగిసేంత వరకు సకల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. కాగా అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలని అన్నారు. పూర్తి వివరాలకు 9966868076, 9701949689, 9010255898, 9963863436, 9966638001లో సంప్రదించాలని సూచించారు. ఉప సర్పంచ్ పొన్న రజిత రాజేష్ ఆటగాళ్లకు టీషర్ట్స్, ప్రోతహక దాతలుగా చిల్పూర్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, చిల్పూర్ సర్పంచ్ ఉద్దేమారి బాలరాజు, నాయకులు రాపోలు మధుసూదన్ రెడ్డి, ఇనుగాల యుగేందర్ రెడ్డి, దోమల ప్రభాకర్, మాదాసు వెంకటేష్, తోట వెంకన్న, పెసరు రమేష్ ప్రోత్సాహక దాతలుగా ఉన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ పొన్న రజిత రాజేష్, స్వాగత్ యూత్ అధ్యక్షులు కూన రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు చేపూరి ప్రభాకర్, మాదిరెడ్డి రాఘవరెడ్డి, అన్నెపు ఐలయ్య, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు పొన్న రాజేష్, రంగు యాకయ్య, అన్నెపు అనిల్, రాజు, రమేష్, ప్రజేశ్, శ్రీకాంత్, దోమల అరుణ్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో ఘనంగా భోగి సంబరాలు

నవతెలంగాణ-తరిగొప్పుల

సంక్రాంతి పండగ పురస్కరించుకొని మండల పరిధిలోని మరియాపురం గ్రామంలో గల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సంక్రాంతి భోగి వేడుకలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం భోగి మంటలు వేసి, విద్యార్థులే హరిదాసు వేషాల వేసి, భోగి పండ్లు, పాలపొంగు లాంటి ఆటపాటలతో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్సార్. సునీత, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, భార్గవి, మంజుల, జ్యోతి, గణేష్, రామలీల, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



వాణి హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగోలి పాటలు,వివిధ క్రీడలలో నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కరుని సుమలత బహుమతులు అందజేశారు. ఈ పోటీలు అన్నింటికీ న్యాయ నిర్ణేతలుగా జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం నీలం వేణు, ఎస్ఏలు సిహెచ్ చంద్రకళ, గట్టు రామచంద్రం, నిర్వర్తించారు.



పాఠశాలను తీర్చిదిద్దడం అభినందనీయం

- ఎస్సై కంకాల సతీష్‌కుమార్

నవతెలంగాణ-బచ్చన్నపేట

పూర్వ విద్యార్థి కానుగంటి ఉదయ్‌కుమార్ తాను చదువుకున్న పాఠశాలను తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని ఎస్సై కంకాల సతీష్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో హమారా విలేజ్ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు రఘువీర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్, పాఠ్య పుస్తకాలు అందించడంతోపాటు పాఠశాల మరమ్మతుకు ఉదయ్‌కుమార్ సహకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ ఉదయ్ కుమార్ సేవలు అమోఘమని కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు బాలకిషన్ గౌడ్ మాట్లాడుతూ ఉదయ్‌కుమార్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'నవతెలంగాణ' క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై నరేష్



నవతెలంగాణ-తరిగొప్పుల

'నవతెలంగాణ' దినపత్రికలో వచ్చే ప్రతి అక్షరం ప్రజల కోసం అవసరమయ్యే విధంగా ప్రజా సమస్యల ను ప్రభుత్వానికి అధికారులకు తెలియజేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని స్థానిక ఎస్సై దూదిమట్ల నరేష్ తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో 'నవతెలంగాణ' 2024 క్యాలెండర్ ని ఎస్సై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో దినసపత్రికలు అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా ఉండి సమస్యలను అధికారుల దష్టికి తీసుకువెళ్లే విధంగా 'నవతెలంగాణ' పత్రిక పనిచేస్తుందని కొనియాడారు. నేటి సమాజంలో మీడియా పాత్రకీలకమని సమాజ అభివద్ధి చేసే విధంగా పత్రికలు పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ రిపోర్టర్ తాటి శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారుడు చందుకి జెడ్పీటీసీ అభినందన

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నవాబుపేట గ్రామానికి చెందిన గొగికర్ రామచంద్రం కుమారుడు గోగికార్ చందు ఇటీవల జనగామ జిల్లా కేంద్రంలో మిని స్టేడియంలో జరిగిన 19 వ నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెట్ మీట్" అండర్-16 గేమ్స్ డిసెంబర్ 14న 4కేజీల షాట్ పుట్ లో ఎంపిక అయ్యారు. గురువారం జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఆయనను అభినందించారు. గుజరాత్ రాష్ట్రంలో ఫిబ్రవరి 12 నుండి 19 వరకు జరిగే జాతీయ స్థాయిలో రాష్ట్రం తరుపున ఆడనున్నారు. స్థానిక జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి స్పందించి రవాణా ఖర్చుల నిమిత్తం రూ.5000 ఆర్థిక సహాయం అందించారు.

కాంగ్రెస్ పార్టీకి దుగ్యాల సేవలు మరువలేనివి



నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ పార్టీకి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దుద్యాల శ్రీనివాసరావు చేసిన సేవలు మరువలేనివని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. చెన్నూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దుగ్యాల శ్రీనివాసరావు మూడవ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ తో కలిసి శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధిలో అప్పటి ఎమ్మెల్యేగా డాక్టర్ దుద్యాల శ్రీనివాసరావు తనదైన ముద్ర వేశాడని తెలిపారు. దుగ్యాల స్ఫూర్తితో కాంగ్రెస్ కార్యకర్తలు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెంగళరావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్,తీగారం మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్ ,మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, గూడూరు మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, చెన్నూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు నారగోని ఎల్లయ్య, తొర్రూరు, దర్దేపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు చిలువేరు బాలరాజు, భూమండ్ల దండయ్య, నాయకులు భూక్య రాజన్న, భూక్య రవి, వల్లాల కుమారస్వామి, రఘు, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



ఎయిడ్స్ పట్ల కళాజాతా అవగాహన

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఎయిడ్స్, హెచ్ఐవి పట్ల కళాజాతా కార్యక్రమంతో మండలకేంద్రంలో బస్టాండ్, సముద్రాల గ్రామాల్లో మారి స్వచ్ఛంద సంస్థ (ఎన్జీవో) ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యక్తి గత పరిశుభ్రత, ఎయిడ్స్ నివారణకై పాటించే నియమాలు, చర్యలపై పాటలతో కళాకారులు వివరించారు. ఈకార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ విజయ్ మోహన్, డా. కర్ణాకర్, జీఎస్ఎం మౌనిక, సిబ్బంది బోసు లక్ష్మీ అశోక్, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.



రఘునాథపల్లి సర్పంచ్‌గా తిరిగి శివకుమార్ గుప్త నియామకం

నవతెలంగాణ - రఘునాథపల్లి

రఘునాథపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా తిరిగి పోకల శివకుమార్ గుప్తను అధికారులు నియమించారు. పలు ఆరోపణలు ఎదుర్కొన్న నేపథ్యంలో ఆయనను ఇటీవల సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. తన సస్పెన్షన్ పై ఆయన హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు జిల్లా గ్రామపంచాయతీ అధికారి రంగాచారి ఆయన తిరిగి గురువారం నియామకం ఉత్తర్వులు అందజేశారు. ఈనెల 31న సర్పంచుల పదవి అయిపోతుండడం గమనార్హం.

బస్టాండ్ స్థలాన్ని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలోని పాత బస్టాండ్ స్థలాన్ని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ యువత కోరుతున్నారు. గురువారం మండల కేంద్రంలోని కబ్జాకు గురవుతున్న బస్టాండ్ స్థలాన్ని ఆర్టీసీ అధికారులు, గ్రామ యువకులు కలిసి సందర్శించి పరిశీలించారు. అనంతరం యువకులు మాట్లాడుతూ పల్లె పరిశుభ్రత కార్యక్రమంలో గత సర్పంచ్ బస్టాండ్ ను తొలగించడం జరిగింది. దీనిని అదునుగా భావించి బస్టాండ్ ఆనుకొని ఉన్న స్థలం వారు బస్టాండ్ స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నించారు. దీనిని గ్రామ యువకులు అడ్డుకొని ఆర్టీసీ అధికారులకు చెప్పగా వారు వచ్చి స్థలాన్ని పరిశీలించి స్థలాన్ని ఎవరు కబ్జా చేసినా చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతుందని తెలియజేశారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం యువకులు మాట్లాడుతూ బస్టాండ్ స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తే గ్రామస్తులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువకులు ఎం శేఖర్, సిహెచ్ అరుణ్, బి చంటి, రాపర్తి రాజు, పుట్ట సుధీర్, ఎండి ఫయాజ్, ఎం అరుణ్, ఎం సాంబరాజు, సురేష్, శివప్రసాద్, మల్లేష్, అనిల్, వార్డు మెంబర్ కాట సుధాకర్, సిపిఎం నాయకులు రాపర్తి సోమయ్య గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టీఆర్వీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

తెలంగాణ రజక వత్తిదారుల సంఘం క్యాలెండర్ 2024ను గురువారం డివిజన్ కేంద్రంలో ఆర్డీఓ వాసం రామ్మూర్తి చేతుల మీదుగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శి మైలారపు వెంకటేశ్వర్లు, మదర్ అధ్వర్యంలో ఆవిష్కరించారు. వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రజక వత్తిదారుల సంఘం నాయకులు అంజయ్య, పొన్న బిక్షపతి, పొన్న శ్రీనివాస్, ఉపేందర్, పొన్న రమేష్, రాజు, మచ్చ బిక్షపతి, సారంగపాణి, యాదగిరి, శివ, తదితరులు పాల్గొన్నారు.



బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా రాజు

నవతెలంగాణ-లింగాలఘనపురం

బీఎస్పీ స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా మండలం లోని బండ్ల గూడెం గ్రామానికి చెందిన ప్యాట రాజును నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మడిపడిగా చంద్రశేఖర్, రాష్ట్ర ఈసీ మెంబర్ నిర్మల రత్నం గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో బహుజనులను ఏకతాటి పైకి తీసుకొచ్చి బహుజన రాజ్య స్థాపనే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన అన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల కమిటీలు, గ్రామ కమిటీల నిర్మాణం చేపట్టి రాబోయే పార్లమెంటు ఎలక్షన్ లలో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. తనపై నమ్మకంతో నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించినందుకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరుగు మహేందర్, గువ్వల బిక్షపతి, చెరుపల్లి కుమార్, ఈదునూరి ప్రసాద్,జలగం ప్రవీణ్,చక్రి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పోటీలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జనవరి 12వ తేదీన వివేకానందుని జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వకత్వ,పాటలు, పద్యపాటవ పోటీలను నిర్వహించారు. పోటీ పరీక్షల అనంతరం జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక కన్వీనర్ చెన్నూరి మల్లేశం, బాధ్యులు ఎదునూరి నాగరాజు,బోయిని రమేష్, పల్లపు కార్తీక్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మారోజు మల్లికార్జున్ మాట్లాడుతూ స్వామి వివేకానందుడు యువజనులలో స్ఫూర్తిని నింపాడని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వయం పాలన దినోత్సవం

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. డీఈఓగా బి భరణి, డిప్యూటీ డీఈఓగా బి దీక్షిత, ఎంఈఓగా జి సౌమ్య, మండల నోడల్ అధికారిగా బి.రాఘవేంద్ర, ప్రధానోపాధ్యాయురాలుగా జి సమీర విధులు నిర్వర్తించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతి అందించడంతోపాటు, పాల్గొన్న ప్రతి విద్యార్థికి జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె కృష్ణవేణి, పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు జి.బాపు రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు మధ్యాహ్నం 12గంటలకు సదరం స్లాట్ బుకింగ్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా జనరల్ ప్రభుత్వ ఆసుపత్రుల ఆధ్వర్యంలో వివిధ రకాల వికలాంగుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు నిర్వహించే సదరం క్యాంపుకు సంబంధించి స్లాట్‌లను ఆన్లైన్లో ఈనెల 13 శనివారం మధ్యాహ్నం 12 గంటలకు జిల్లాలో అందుబాటులో ఉంటాయని జిల్లా గ్రామీణ అభివద్ధిశాఖ అధికారి మొగులప్ప గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శారీరక వికలాంగులు ఆర్థోపెటిక్ కొత్తవి 40, పాతవి 20, మొత్తం 60, ధ్రువీకరణ పత్రాలను జారీ చేసేందుకు ఈనెల 24న జనగామ ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాంపు నిర్వహిస్తున్నట్లు, అలాగే ఈ నెల 27న వినికిడి లోపం ఉన్నవారికి కొత్తవి 40, పాతవి 10, మొత్తం 50, దష్టిలోపం ఉన్నవారికి ఈనెల 30న కొత్తవి 25, పాతవి5, 31న ఆర్థోపెడిక్ కొత్తవి 30, పాతవి 20, మొత్తం 50, మానసిక వికలాంగులకు 31న నిర్వహించే క్యాంపులో కొత్తవి 10, పాతవి 5, మొత్తం 15, జనవరి 31న మానసిక (ఎం ఆర్) కొత్తవి 10, పాతవి 10, మొత్తం 20 ధ్రువీకరణ పత్రాలను జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. సదరం రసీదుతో పాటు డాక్టరు రిపోర్టులు, ఆధార్ కార్డు, ఫొటో తదితరుల పత్రాలతో ఈ క్యాంపులకు హాజరు కావాలని ఆయన కోరారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం : డాక్టర్ సుధాకర్ రావు



నవతెలంగాణ-పెద్దవంగర

బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ మాజీ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు అన్నారు. గురువారం మండలంలోని పోచారం గ్రామానికి చెందిన కూకట్ల సోమక్క ఇటీవల అనారోగ్యంతో మతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యుల తో మాట్లాడి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

ఆయన వెంట ముత్తినేని శ్రీనివాస్, కూకట్ల వీరన్న, సర్పంచ్ లక్ష్మీ బాలు నాయక్, మద్దెల శీను, సారయ్య, శంకర్ నాయక్, సతీష్, మల్లేష్, వెంకన్న తదితరులు ఉన్నారు.

నూతన ఎస్సై జీనత్‌కుమార్‌కు సన్మానం



నవతెలంగాణ-గార్ల

మండలంలో ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై జీనత్ కుమార్ ను చిన్న కిష్టాపురం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రక్షక భట నిలయంలో శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ గ్రామ నాయకులు గంగావత్ హరి కిషన్ నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ మండలం అయిన గార్లలో పెండ్లి పోలీసింగ్ విధానాన్ని అమలు చేసి అందరికీ న్యాయం జరిగేలా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్న కిష్టాపురం నాయకులు మాళోత్ మాన్ సింగ్, గంగావత్ శ్రీను, భూక్య మోహన్, భూక్య బలరాం తదితరులు ఉన్నారు.

పురుగు మందు తాగి భార్యభర్తల ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-మరిపెడ

వ్యవసాయం కౌలుకు చేస్తుండగా మిర్చి తోటలో నష్టం వచ్చిందని భార్యభర్తల మధ్య చోటు చేసుకున్న ఘర్షణ వాతావరణం కారణంగా ఇద్దరు కలిసి పురుగుల మందు సేవించారు. ఇందులో భార్య పరిస్థితి విషమంగా తెలుస్తుంది. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట శివారు మంచ్యతండాలో బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం.. ఎల్లంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని మంచ్యతండాకు చెందిన గుగులోతు పరమేశ్వర్, సరిత భార్యభర్తలు ఇద్దరు క్లాస్ మెంట్స్ కావడంతో గత 6 సంవత్సరాల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. దంపతులు ఇద్దరు వ్యవసాయ చేసుకుంటు జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో కొంత కాలంగా భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నెల 8వ తారీఖున సోమవారం వారు సాగు చేసిన మిర్చితోటలో ఇద్దరు కలిసి కలుపు మందును పిచికారీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి ఇద్దరు మిర్చితోట వద్ద గొడవ పడ్డారు. ఈ క్రమంలో కోపోద్రుక్తుడైనా భర్త పరమేశ్వర్ ముందుగా పురుగుమందు (కలుపుమందు) సేవించాడు. అనంతరం భార్య సరిత కూడాకలుపు మందుతాగింది. చుట్టు పక్కల వారు గమనించి ఇద్దరిని మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో ఇద్దరిని వరంగల్లోని ఎంజీఎం తరలించారు. అక్కడ ఇద్దరుచికిత్స పొందుతున్నప్పటికీ భార్య సరిత పరిస్థితి విషమంగా ఉన్నట్లుతెలుస్తుంది. వీరికి 3 సంవత్సరాల కుమారుడు. కుమార్తె 2 సంవత్సరాలు కలిగిన చిన్నారి ఉన్నట్లు బంధువులు తెలిపారు.


ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-చిన్నగూడూరు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రాంరెడ్డి నివాసంలో ఏర్పాటు చసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలన అంతమై ప్రజాపాలన ఇంద్రమ్మ రాజ్యం వచ్చిందని అన్నారు. ఎన్నికల హామీలో ఇచ్చిన విధంగా ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన విధంగానే ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజే రెండు గ్యారంటీలు అమలు చేసిందని అన్నారు. 100 రోజుల్లో మిగిలిన గ్యారంటీలు అమల్లోకి వస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో డోర్నకల్ నియోజకవర్గంలో పారదర్శకంగా పథకాలు అమలు అవుతాయని, అభివద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కష్టారెడ్డి, మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, బిక్కు నాయక్, రాజేందర్ రెడ్డి, నాగేష్, సుధాకర్, కిరణ్, జాంగిర్ పాషా, బిక్షపతి, ఆదాం, వెంకన్న మోహన్, వెంకన్న, జీవన్, ఉపేందర్, ఉప్పలయ్య, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి



నవతెలంగాణ- ఇనుగుర్తి

ఇనుగుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో గురువారం రోజున "జిల్లా మహిళా సాధికారత కేంద్రం" ఆధ్వర్యంలో "బేటి బచావో" "బేటి పడావో" అవగాహన కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ మాట్లాడుతూ పిల్లలో ఉన్న స్కిల్స్ ని వెలికి తీయడానికి ఇలాంటి ప్రోగ్రామం చాలా అవసరం అని బాలికల హక్కుల గురించి తెలియ తెలియజేస్తూ . బాలికలు అన్నీ రంగాలలో ముందు ఉండాలని వాళ్ళకి ఉన్న హక్కులను సద్వినియోగము చేసుకోవాలన్నారు. విద్యార్థులకు హెల్ప్ లైన్ నంబర్స్ 1098, 181, 100,1930 గురించి తెలియజేశారు. విద్యార్థులకి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాములో భాగముగా వారికి ముగ్గుల పోటీలు మరియు బాల్య వివాహాలు, లైంగిక వేదింపుల మీద వ్యాసరచన నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రూపారాణి, ఉపాధ్యాయులు, ఐసిడియు సుగుణ , మహిళ సాధికారత కేంద్రం స్టాఫ్ అరుణ, సంధ్యారాణి, రాకేష్, పీఈటి కొమ్ము రాజేందర్, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్లకు సన్మానం



నవతెలంగాణ-గూడూరు

బామ్ సేఫ్ మహబూబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లను గురువారం ఘనంగా సన్మానించారు. ఘనంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే మరియు ఫాతిమా షేక్ ల జయంతి వేడుకలు అణగారిన వర్గాల అభ్యుదయ కోసం కషి చేసి మహిళల చదువులకే నిరంతరం శ్రమించిన భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు మహాత్మా సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు మరియు భారతదేశ మొట్టమొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ గారీ జయంతి సందర్భంగా నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బామ్ సేఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరన్న పాల్గొని మాట్లాడుతూసావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులకు విద్యను అందించాలని చిన్నపిల్లలకు అంగన్వాడి టీచర్లు శ్రద్ధతో చదువును అందించాలని అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి నిలోఫర్ అజ్మీ , ఎస్సీ ఎస్టీ టీచర్స్ నాయకులు రామయ్య , భీమ్ సేఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్, అంగన్వాడి సూపర్వైజర్లు మండల కో ఆప్షన్ సభ్యులు రహీం పాషా నాయకులు హైమాద్, బోడసురేష్ ,అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం : ఎమ్మెల్యే





నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం 13 మంది లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోరం కనకయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులకు ఆడపిల్లల పెళ్ళి లు భారం కాకుండ కళ్యాణ లక్ష్మీ,షాద్ ముబారక్ క్రింద చెక్కులను పంపిణి చేస్తూ వారికి అండగా ఉంటుందని చెప్పారు.ఎన్నికల హమిలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్పడిన మొదటి రోజే ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీ పథకాలను అమలు చేశామని త్వరలోనే మిగతా గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధి దారుల కి అందజేస్తుందని చెప్పారు అందిస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు.ఇది గత ప్రభుత్వం లాగా కాదని కాంగ్రెస్ ప్రభుత్వమని మా పాలనలో పైరవీలకు తావు లేదని అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, జడ్పిటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీపిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, గార్ల ఎంపిటీసి లు సుజాతా, మాలోత్ వెంకట్ లాల్, ఎంపిటీసి బట్టు నాగరాజు, తహశీల్దార్ స్వాతి బిందు, ఎంపిడివో రవీందర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు,నాయకులు నాగేశ్వరరావు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు యూటిఎఫ్ సన్మానం

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ను గురువారం యూటియఫ్ ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు మాచర్ల సుందర్ కుమార్, జిల్లా నాయకులు జి.భద్రు నాయక్,మంగయ్య,మధు,షరిప్,తులసి దాస్,స్వర్ణలత తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మండల కేంద్రం లో ఇటివల మరణించిన పురోహితుడు మధు కుటుంబాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించారు.మండలంలోని అంజనా పురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు తేజావత్ చిలక బాబు ఇటివల ప్రమాదవశాత్తు గాయ పడగా ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

వడ్డె ఓబన్న పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి : కలెక్టర్



నవతెలంగాణ-మహబూబాబాద్

వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని యువతరం ఆదర్శంగా తీసుకునివారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కోరారు. గురువారం ఐడిఓసి లోని ల్యాబి హాల్లో జనవరి 11న వడ్డే ఓబన్న జయంతి ఉత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్యం పోరాటంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి అనుచరుడుగా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రజలందరి సహకారం అవసరమన్నారు సంకల్పబలంతో ముందడుగు వేయాలన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరే విధంగా కృషి చేస్తానని మహనీయుల ఆశయాలకు కట్టుబడి పని చేస్తానన్నారు. ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలు నిర్వహించడం గర్వకారణంగా ఉందన్నారు కుల సంఘ నాయకులకు విజ్ఞప్తి చేస్తూ పిల్లలను ఉన్నత విద్యలు చదివించాలని ఉన్నతంగా రాణించేలా కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహ స్వామి, గౌరవనీయులు రాష్ట్ర అధ్యక్షులు గుంజే హనుమంతు, జిల్లా అధ్యక్షులు సంపంగి రామచంద్రు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లపు రామదాసు, జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి రామదాసు, గూడూరు ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్, మండల అధ్యక్షులు ముద్దంగుల దర్గయ్య, యూత్ అధ్యక్షులు బండారి చిరంజీవి, పట్టణ నాయకులు వల్లెపు ఉప్పలయ్య, గండికోట రవి, ఓర్సు మల్లేషు, సూర శ్రీనివాసు, వల్లెపు నాగరాజు, రాపాలు వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంపై విద్యార్థుల క్షేత్ర పర్యటన

నవతెలంగాణ-గూడూరు

వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా వినూతనంగా పార్టీ బోధనను ఎంపీపీ ఎస్ పాటి మీది గూడెం పాఠశాల వాటి మీద గూడెం పాఠశాల ఉపాధ్యాయుడు వాంకుడోత్ గోపీనాథ్ విద్యా బోధన చేశారు గురువారం విద్యార్థులను పాఠశాల విద్యార్థులను అన్ని తగిన జాగ్రత్తలను పాటిస్తూ పాఠశాల సమీపంలో ఉన్న వ్యవసాయ క్షేత్రాన్ని పర్యటించి వ్యవసాయదారులు పడే కష్టాలను విద్యార్థులకు వివరిస్తూ వరి ని ఏ విధంగా సాగు చేస్తారో వివరిస్తూ ప్రత్యక్షంగా వరి నాటును ఏ విధంగా నాటుతారో నాటు వేస్తున్న అమ్మల ద్వారా నేర్పిస్తూ వివరించడం జరిగింది. వ్యవసాయ భూమిలో భూమిని దున్ని సిద్ధం చేయడం నుండి పంట పండించి ధాన్యం చేతికి వచ్చే వరకు అందులో ఉన్న మనుషుల కష్టాలను, నీటి వసతి ఏ విధంగా లభ్యమవుతుందో, ఎన్ని రకాల పనిముట్లను ఉపయోగిస్తారో నేటి ఆధునిక యుగంలో వ్యవసాయ విధానములో వచ్చే మార్పును, ఉపయోగించే యంత్రాల గురించి వివరించడం వివరించారు ప్రత్యక్షమైన పద్ధతిలో పిల్లలకు వివరించడంతో పిల్లలు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.ప్రతిరోజు రైతులు పడే కష్టాలను పిల్లలకు సవివరంగా వివరిస్తూ వివరించారు

సిద్ధార్థ హై స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-తొర్రూరు

పట్టణంలోని సిద్ధార్థ హై స్కూల్ లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులకు రంగవల్లుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన హరిదాసు, గంగిరెద్దుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ముత్తినేని సోమేశ్వర రావు, కరస్పాండెంట్ జయప్రకాష్ లు మాట్లాడుతూ తెలుగు ప్రాంతాల్లో సంక్రాంతి పండుగకు ప్రత్యేక స్థానం ఉందని, పంటలు చేతికి వచ్చే సమయంలో జరుపుకునే ఈ పండుగ ప్రజల్లో సంతోషాన్ని ఇస్తుందన్నారు. మరుగున పడుతున్న సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పండుగలు చరిత్రకు తార్కాణాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మాపురం పీఎస్‌లో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని అమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో గురువారం సంక్రాంతి పండుగ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి కష్ణ మాట్లాడుతూ...విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక మంచి స్నేహపూర్వక వాతావరణం అలవాటు చేసుకునే విధంగా, పోటీతత్వాన్ని పెంపొందించుకునే విధంగా ఈ పోటీలు ఉపయోగపడతాయని గుర్తు చేశారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బందం హరికష్ణ చారి, వెంకన్న, శ్రీనివాసచారి, రత్నశేఖర్, రమేష్, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, ధనలక్ష్మి, సుగుణమ్మ, హేమలత, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు నిధులు విడుదల చేయాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

రాష్ట్రంలో ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని అమలుపర్చి, అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు తక్షణమే నిధులు విడుదల చేయాలని దళిత బంధు లబ్ధిదారులు కోరారు.గురువారం నాడు కేసముద్రం మండల తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ చెరుకు బాబుకు అర్హులైన దళిత బంధు లబ్ధిదారులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిట్టగడుపుల మహేందర్, మందుల కష్ణమూర్తి, వేల్పుకొండ ఏలియా, మంద మహేష్, మంద ప్రవీణ్, జల్లంపల్లి శ్రీకాంత్, సుధాకర్, పందుల వీరన్న, లింగాడపుల సురేష్, అలసరి శ్రీనివాస్, దేవరకొండ విద్యాసాగర్, నద్దునూరి సారంగం, పులిపాక ప్రవీణ్ కుమార్,గుండాలఉపేందర్, కొమ్ము వెంకట నరసయ్య పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల ముగ్గులు వేసి విద్యార్థులు ఆకట్టుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పండుగ వాతావరణంలో ఫుల్ జోష్ తో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుదారపు శ్రీనివాస్ సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, టకీ పాషా, అంజయ్య, యాకయ్య, షౌకత్ అలీ, విజయ్ కుమార్, వెంకన్న, శ్రీధర్, శ్రీనివాస్, సువర్ణ, హైమ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

రెడ్యా వెంటే ఉంటాం

నవతెలంగాణ-చిన్నగూడూరు

మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నామని గుండంరాజుపల్లి ఎంపీటీసీ మమత భర్త శ్రీను అన్నారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీను మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శంకర్, వెంకటాద్రి, శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య ఉప్పలయ్య, విజయ్, శ్రీశైలం, వెంకన్న, వెంకటేష్‌లు ఉన్నారు.

కాంగ్రెస్‌లో రచ్చకెక్కిన వర్గపోరు






నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్రా రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్‌ను ఏర్పాటు చేయ డం జరిగింది. వారికి చెప్పకుండా ప్రెస్ మీట్ ఎలా ఏర్పాటు చేస్తారని మరో వర్గానికి చెందిన వారు పార్టీ కార్యాలయానికి చేరుకుని తీవ్ర వాగ్వివాదానికి దిగడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో రెండు వర్గాల మధ్య వాగ్వాదం, ఘర్షణ పరిస్థితిచోటు చేసుకుంది.

మండలంలో కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు బయటపడ్డాయి. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్ చంద్రారెడ్డి వర్గానికి చెందిన నాయకులకు, ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి చేరిన వర్గానికి చెందిన వారు కొంతమంది నాయకులు తమకు సమాచారం లేకుండా పార్టీ ముఖ్యులకు తెలియకుండా ప్రెస్ మీట్ నిర్వహిస్తారని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య, టౌన్ అధ్యక్షులపై బాహ బాహిగా వాద్వివాదానికి దిగి, తీవ్ర ఘర్షణకు దిగి, అసభ్యకర పదజాలంతో ఒక వర్గంపై మరోవర్గం తీవ్ర విమర్శలు చేసుకున్నారు. దీంతో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అయోమయ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు, టౌన్ అధ్యక్షుడు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేకుండా, పార్టీ కండువా కప్పుకోకుండా ఓ వ్యక్తి మండలంలో కాంగ్రెస్ పార్టీకి తానే ముఖ్యనాయకులని మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న నేపథ్యంలో విలేకరుల సమావేశం పెట్టేందుకు సిద్ధమవుతుండగా.. కేవలం మండలంలో ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ కార్యక్రమంలో అనుమతి లేకుండా వచ్చి వారి పై దాడి చేసేందుకు వచ్చారని వీరి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఇరు వర్గాల నాయకులు పోటాపోటీగా నినాదాలు చేశారు.

విష యం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ ఉపేందర్ తమ సి బ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను సమర్దించి పార్టీ కార్యాలయం నుండి పంపిం చారు.

ఛలో పార్లమెంటును జయప్రదం చేయండి




నవతెలంగాణ-మరిపెడ

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారతదేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి జనవరి 12న చలో ఢిల్లీ పార్లమెంటు ముట్టడికి తరలిరావాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు పెద్ద బోయిన వీరబాబు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో స్థానిక ఠాగూర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వీరబాబు పాల్గొని మాట్లాడుతూ రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిన కేంద్రం ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ఫీజు రియంబర్మెంట్ స్కాలర్షిప్స్ ఇప్పటివరకు రాలేదని, దీంతో అనేకమంది పేద విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నూతన యూనివర్సిటీలు తీసుకొస్తానని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు కాలేదని, ఇప్పటివరకు యూనివర్సిటీల్ని ఏర్పాటు చేయకపోవడం సిగ్గు సెటు అని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విశ్వవిద్యాలయాలని తెలంగాణ రాష్ట్రానికి ఇస్తానని ఆమీంచినప్పటికీ ఇప్పటివరకు కూడా అమలు కానటువంటి స్థితి ఈ రాష్ట్రంలో ఉన్నదన్నారు .నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జనవరి 12న చలో పార్లమెంటు ముట్టడి కార్యక్రమన్నికి కేంద్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు.

విద్యార్థిని విద్యార్థులంతా అధిక సంఖ్యలో పాల్గొని రక్షణాదిగా తరలి రావాల్సిందిగా ఆయన పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఠాగూర్ కాలేజీ గర్ల్స్ కాలేజీ నాయకులు స్వాతి స్వప్న శ్రావణి, మహేశ్వరి, మమత ,ప్రియాంక ,స్పందన ,సంధ్య ప్రియదర్శిని, లక్ష్మీ ,హారిక ,ఉమా, తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా సీఎంఆర్ రైస్ అందించాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఖరీఫ్, రబి, పంటల ధాన్యాన్ని మిల్లర్స్ మర పట్టించి నిర్ణీత గడువులోగా సీఎంఆర్ రైస్ అందించకపోతే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ హెచ్చరించారు. గురువారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో సీఎంఆర్ రైస్ లక్ష్యాలను అదనపు కలెక్టర్ తో కలిసి అధికారులు రైస్ మిల్లర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లుల వారీగా కేటాయించిన లక్ష్యాలను అదరపు కలెక్టర్ డేవిడ్ సమీక్షించగా అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యాన్ని నిర్ణీత వ్యవధి లోగా నిర్దేశించినట్లు ధాన్యాన్ని మిల్లర్స్ మర పట్టించి రైస్ గా మార్చి ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. అధికారులు రోజువారీగా లక్ష్యాలను ఇస్తూ నివేదిక ఇవ్వాలన్నారు. అదేవిధంగా మిల్లర్స్ ధాన్యం మర పట్టించడం విషయంలో అలసత్వం వహించకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షణ చేయాలన్నారు. రోజువారి లక్ష్యాలను సాధించాలన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ కష్ణవేణి, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, రైస్ మిల్లర్స్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం | జనవరి 12, 2024 | www.navatelangana.com

నవతెలంగాణ క్యాలెండర్-2024 ఆవిష్కరణ



నవతెలంగాణ-టేకుమట్ల

స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై గట్ల సుధాకర్ గురువారం నవ తెలంగాణ దినపత్రిక 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు, అధికారులకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను నిత్యం అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ పరిష్కార దిశగా పని చేయాలన్నారు. నిజాన్ని నిర్భయంగా రాస్తు ప్రజల పక్షాన నిలబడే పత్రిక నవ తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ మండల విలేకరి మహమ్మద్ రహీం పాషా, ఏఎస్సై అమరేందర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు గోపాల్ కానిస్టేబుల్ మహేందర్, హెూంగార్డు మొగిలి, ఇతర విలేకర్లు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మేడారం పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి

- ఐటీడీఏ పీఓ అంకిత్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం పనులు నాణ్యతగా సకాలంలో పకడ్బందీగా పూర్తి చేయాలని ఐటీడీఏ పీఓ అంకిత్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీజ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మేడారం సమ్మక్క భవనంలో జిల్లా ఎస్పీ శబరీష్, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంకిత్ మాట్లాడుతూ.. ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర, తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. జాతర నిర్వహణలో మేడారం ప్రాంతాన్ని మొత్తం ఎనిమిది జోన్లుగా, 42 సెక్టార్లుగా విభజించామని వాటికి సంబంధించిన అధికారులను సైతం నియమించామని అన్నారు. జాతర సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో అధికారులు పనులను జనవరి చివరి వారం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. జాతర జరిగే సమయంలో సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. జాతర నిర్వహణ మొత్తంలో నోడల్ అధికారులు, సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకంగా



ఉంటుందని అన్నారు. గత మహా జాతరలోని లోపాలు తిరిగి పునరావృతం కాకుండా సందర్శకులకు మెరుగైన సకల సౌకర్యాలు కల్పించాలన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రతి జోనల్ అధికారితో గత అనుభవాలతో జాతరలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. జాతరకు వచ్చే ప్రజలకు ఈ నెల నుంచి వైద్య సేవలు అందించాలని అన్నారు. జాతర సమయంలో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మేడారం జాతరకు వచ్చే రహదారులు మరమత్తులు కూడా త్వరలోనే పూర్తి చేయాలని అన్నారు. శానిటేషన్ పనులు విషయం లో మండల అధికారులు, ప్రత్యేక అధికారులు పర్యవేక్షణలో ఉండాలని అన్నారు, జాతర కోసం ఆరు వేల ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణం దృష్టిలో ఉంచుకొని అదనంగా బస్సు లను సిద్ధం చేశాం అని అన్నారు. గతం లో 3200 బస్‌లు అందుబాటు లో ఉన్నాయని ఇప్పుడు మాత్రం 7 జిల్లాల నుంచి 6 వేల బస్‌లను సిద్ధం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణు గోపాల్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి , డి ఎస్ పి రవీందర్, డి పి ఓ వెంకయ్య , సంక్షేమ అధికారి ప్రేమలత , ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంత రావు , విద్యుత్ శాఖ ఎస్సీ మల్సూర్, డీ ఈ పులుసం నాగేశ్వర రావు, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, ఆర్ అండ్ బి డి రఘువీర్, ఐబీడీఈ సదయ్య, స్థానిక తహసిల్దార్ తోట రవీందర్ ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, పస్రా సీఐ శంకర్, స్థానిక ఎస్సై శ్రీధర్ రెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతరలో జూట్ బ్యాగులనే వినియోగించాలి

ములుగు : మేడారం జాతరలో సందర్శకులు జూట్ బ్యాగులనే వినియోగించాలని జిల్లా అదనపు (లోకల్ బాడీస్) కలెక్టర్ శ్రీజ అన్నారు. నేషనల్ గ్రీన్ కార్ప్స్ కార్యక్రమంలో భాగంగా డీఈఓ పాణిని, సైన్స్ అధికారి



అప్పని జయదేవ్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో ప్లాస్టిక్ వినియోగం నివారణలో భాగంగా మేడారంలో గురువారం జూట్ బ్యాగులు ఆవిష్కరించి వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ కవర్లను నిషేధించి జ్యూట్ బ్యాగులను మాత్రమే వినియోగించాలని అన్నారు. వచ్చే నెలలో జరిగే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ జాతరలో ప్లాస్టిక్‌ను నిషేధించాలన్నారు. దీనిపై విద్యార్థులు తల్లిదండ్రులకు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అదనపు కలెక్టర్(రెవెన్యూ) వేణుగోపాల్, ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శబరీష్, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఈవో రాజేందర్ పాల్గొన్నారు.

'బ్రిలియంట్ 'లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో పెద్దతూండ్ల గ్రామంలోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ లో ముందస్తుగా సంక్రాంతి పండుగ సంబరాలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ వాల శశిధర్‌రావు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు ప్రదానం చేసినట్టు తెలిపారు. ఉపాధ్యాయులు స్వప్న, రాజకుమారి, తులసి,అస్మ లావణ్య, దివ్య, రుచిత, తదితరులు పాల్గొన్నారు.

ఫ్రాబెల్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ఫ్రొబెల్ మోడల్ హై స్కూల్‌లో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని రంగవల్లి పోటీలు నిర్వహించారు. పోటీలలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థినీలు పాల్గొన్నారు. హరిదాసుల వేశాధారణ ఆకట్టుకుంది. ఫ్రొబెల్ మోడల్ హై స్కూల్ కరెస్పాండంట్ పబ్బ శివశంకర్, ప్రిన్సిపాల్ ల్యాదల్ల కష్ణ, డైరెక్టర్స్ ల్యాదల్ల యాదగిరి, సుంకరి జగన్ ఉపాధ్యాయులు సరిత, రాధిక, సుష్మ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

'శ్రీ నారాయణ'లో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ నారాయణ ఉన్నత పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ భానుచందర్, ప్రిన్సిపాల్ స్రవంతి, డైరెక్టర్ రవి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. విద్యార్థుల రంగోలీ, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

విజన్ స్కూల్‌లో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-వెంకటాపురం

మండలంలోని విజన్ స్కూల్‌లో విద్యార్థులకు గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో విద్యార్థులు ఉత్సహంతో పాల్గొని సంక్రాంతి పండుగ ఉట్టిపడేలా పాఠశాల ప్రాంగణాన్ని అందమైన రంగవల్లికలతో శోభయమనంగా తీర్చిదిద్దారు. ఈ పోటీలో ప్రథమ స్థానంలో సిహెచ్ సాయి చందన, ద్వితీయ స్థానంలో సీహెచ్ బాల తేజశ్రీ, తృతీయ స్థానంలో వై రమ్య నాగశ్రీ విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ బహుబలేంద్రుని వెంకట రామా రావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు పోటీతత్వం నింపేందుకు ఈ పోటీలు ఉపయోగపడుతాయన్నారు.

భారతీయ సంస్కతి ప్రతిబింబించేలా...

పండుగలు జరుపుకోవాలి : డీసీఈబీ జిల్లా కార్యదర్శి విజయమ్మ



నవతెలంగాణ- ములుగు

పాశ్చాత్య సంస్కతిని గుడ్డిగా అనుసరించకుండా భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా పండుగలు నిర్వహించుకోవాలని డీసీఈబీ జిల్లా కార్యదర్శి ఎన్నెం విజయమ్మ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు అందరితో కలిసి పతంగుల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అన్ని జాగ్రత్తలు తీసుకొని పతంగులను ఎగురవేయాలని, ఆనందంగా పండుగ జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బందం క్యాతం రాజేందర్, పిట్టల మల్లయ్య, బానోతు దేవ సింగ్, సిరుప సతీష్ కుమార్, తోట చంద్రమౌళి, గుండేటి మమత, పోరిక వసంత, సంగ చేరాలు, శివనాథుని శారద, చల్లా భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్యసాయి విద్యా జ్యోతి ఆధ్వర్యంలో పోటీలు



నవతెలంగాణ-గణపురం

మండలంలోని కర్కపల్లి స్కూల్‌లో గురువారం శ్రీ సత్యసాయి విద్యా జ్యోతి ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు టై, బెల్ట్, దంత వైద్యులతో టూత్ పేస్ట్ పంపిణీ చేశారు. సంప్రదాయాలను, ఆచారాలను, మన పండుగల విశిష్టతలను వివరించారు. ఎన్నో ఉచిత సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసి ఎంపిక చేసిన 15 మంది పిల్లల పేరెంట్స్‌కి రగ్గులు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలందరికీ సాయి ప్రోటీన్ ఫుడ్ ప్యాకెట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజ సమ్మయ్య, సతీష్, సారంగపాణి, పద్మ పాల్గొన్నారు.

ఎంజీఎం హైస్కూల్లో వైభవంగా సంక్రాంతి సంబురాలు



నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ ఎంజీఎం హై స్కూల్‌లో గురువారం సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు రంగవల్లులతో, హరిదాసులతో, భోగిమంట లతో, వివిధ రకాల వేషధారణలతో నృత్య ప్రదర్శనలు చేస్తూ, గాలిపటాలు ఎగురవేస్తూ పండుగ వాతావరణం నెలకొల్పారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ తెలుగువారి ఆచార వ్యవహారాల సంపద సంక్రాంతి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపాల్ మధుకర్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీకి ఎంపికైన చేగువేరా



నవతెలంగాణ -మహాముత్తారం

జెడ్పీహెచ్ఎస్ మహాముత్తారం పాఠశాల నుండి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఏనుగు చేగువేరా ఎంపికైనట్టు వ్యాయామ ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి తెలిపా రు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహా ముత్తారంలో 8వ తరగతి విద్యార్థి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఈనెల 16 నుండి 18 వరకు జనగామలో జరగబోయే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటున్నట్టు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి మౌలానా, ఉపాధ్యాయులు అభినందించారు.

ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో ముగిసిన తనిఖీలు

- కీలక రికార్డులు స్వాధీనం

నవతెలంగాణ-మహాదేవపూర్

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీలు మూడవరోజు గత ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిష్టాత్మక నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి అక్రమాలపై ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో మంగళవారం విజిలెన్స్ అండ్ ఫోర్స్ మెంట్ ఎస్పీ రమేష్ చారి ఆధ్వర్యంలో అధికారులు మహాదేవపూర్ మండలంలో నిర్మించిన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీ కన్నెపల్లి పంప్ హౌస్‌లను పరిశీలించారు. ఆయా బ్యారేజీలుకు సంబంధించిన కీలక పత్రాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ రమేష్ చారి మాట్లాడుతూ.. మేడిగడ్డ కన్నెపల్లి పంప్ హౌస్‌లకు సంబంధించి కీలక పత్రాలను స్వాధీనం చేసుకుని హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయానికి తరలించామని అన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన కీలక పత్రాలను ప్రధాన



కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించి తదుపరి విచారణకు చర్యలు తీసుకుంటారని వివరించారు. మూడు రోజులుగా జరుగుతున్న తనిఖీల్లో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రైతుల వద్ద తీసుకున్న భూములు ఎన్ని ఎకరాలు వాటికి సంబంధించి అయిన ఖర్చు వివరాలను తనిఖీ చేశారు.

గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవినీతి అక్రమాలు జరిగాయని రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన చర్చలు, దీనికి తోడు మేడిగడ్డ బ్యారేజ్ కుంగడం, అన్నారం బ్యారేజ్‌కు బుంగలు పడడంతోపాటు గత వర్షాకాలంలో కన్నెపల్లి భారీ నష్టం వాటిల్లింది. దీంతో నేషనల్ అధికారులు మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించి పరిశీలించారు అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి వివరాలు కొరడంతో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి వివరాల అందించకుండా కాలయాపన చేసింది. దీనికి తోడు కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ జాతీయ నాయకులు సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం ఒంటెద్దు పోకడలతో ప్రజాధనం వృథా చేసిందని ఆరోపించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా చర్చ కొనసాగింది. అనంతరం జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం కాజలేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరిపిస్తామని స్పష్టం చేసిన నేపథ్యంలో దానికనుగుణంగా విచారించి తనిఖీలు చేపడతోంది. మంగళవారం మొదలైన విచారణ గురువారం తోముగిసింది. అధికారులు కీలక దస్త్రాలను హైదరాబాద్ లోని ప్రధాన కార్యాలయానికి తరలించడం, అక్కడ ఇంజనీరింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించి తదుపరిచర్యలకు ప్రభుత్వానికి వివరిస్తారని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు.



క్రీడలతో మానసికోల్లాసం : జెడ్పీటీసీ

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గురువారం రెండు మండలాల ఎంపీఎల్ టు క్రీడాపోటీలను జెడ్పిటిసి గుడాల అరుణ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం ఆమె మాట్లాడారు. క్రీడలతో మానిసికోల్లాసం కలుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మమ్మద్ నజీర్ మిత్ర బృందం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్‌లో రాణించాలని సూచించారు. నేటి తరం యువత విద్యతోపాటు క్రీడారంగంలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ పద్మ, కాంగ్రెస్ యూత్ నాయకులు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతంగా గణప సముద్రం సరస్సును అభివృద్ధి చేస్తాం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-గణపురం

గణప సముద్రం సరస్సు ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం గణప సముద్రం సరస్సు ఆయకట్టుకు రబీ పంటలకు ఆయన నీటిని వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరస్సు పరిధి అన్ని కాలువలకు మరమ్మతులు చేపడతామన్నారు. గణసముద్రం సరస్సు కట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి బోటింగ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు



తెలిపారు. సరస్సు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని టూరిజం మంత్రి జూపల్లి కష్ణారావుకు ఇప్పటికే వినతులు అందజేసినట్టు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా త్వరలో తెగిన కుంటలు సరస్సులకు పూర్తిస్థాయి మరమ్మతులు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐబీ డీఈ బసవ ప్రసాద్‌గౌడ్, ఏఈలు మహేందర్, సమ్మరావు మండల పరిషత్ ఉపాధ్యక్షులు విడిదినేని అశోక్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్ ఎండి చోటే మియా, గనప సముద్రం సరస్సు సొసైటీ అధ్యక్షులు మునిగాల రమేష్, సిరిగినేని బాబురావు, దూడపాక దుర్గయ్య గణపురం గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణగౌడ్, సుంకరి సుధాకర్‌రెడ్డి, సర్పంచులు పొట్ల నగేష్ ఒద్దుల విజయ అశోక్‌రెడ్డి, నాయకులు వడ్లకొండ నారాయణగౌడ్ గుజ్జ గంగాధర్‌రావు, గుర్రం సదానందంగౌడ్, పోశాల మహేష్‌గౌడ్, బూర రాజగోపాల్‌గౌడ్, రాజ్ పురోహిత్ గణేష్, తిక్క సంపత్, పున్నం తదితరులు పాల్గొన్నారు.



'పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లా ప్రభారీ ఆఫీసర్ దీక్షిత్ అన్నారు. మండలం లోని కొయ్యూర్, కొండంపేట, వళ్లెంకుంట గ్రామాల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యం లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి, చేయూత పథకం, మై భాగో స్త్రీ శక్తి పథకం, ఆయుష్మాన్ భారత్, ఆటల్ పెన్షన్ యోజన లాంటి అనేక పథకాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. డ్రోన్‌తో పంట పొలాలకు పురుగు మందుల పిచికారీ, బ్యాంకు రుణ సదుపాయం కల్పించనున్నట్లు వివరించారు. పోస్టల్‌శాఖ, వైద్య సదుపాయాలు, విద్యపై ప్రచారం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ మల్హర్ రావు, ఎంపీడీఓ నరసింహ మూర్తి, తహసీల్దార్ శ్రీనివాస్ ,ఎంపిఓ విక్రమ్‌కుమార్, సర్పంచ్ లింగమూర్తి, ఎంపీటీసీ ఏనుగు నాగ, ఉప సర్పంచ్ మమత, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్లు, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మిత్ర టీం లీడర్ అనీల్, ఐకేపీ ఏపీఎం కమల,కార్యదర్శులు నరేశ్, కుమారస్వామి ప్రసాద్,వైద్యం, పోస్టల్ గ్రూపు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయం : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

తొలితరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని, వారి జీవిత జీవితం అందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 217వ జయంతి వేడుకలను ఎమ్మెల్యేతో కలిసి జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించారు. అనంతరంవడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్రం సాధించడం కోసం అనేకమంది మహనీయులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆ మహనీయులలో వడ్డే ఓబన్న తొలితరం



స్వాతంత్ర సమర యోధుడని అన్నారు. ఓబన్న జయంతి అధికారికంగా నిర్వహించుకోవడం ~ సంతోషంగా ఉందన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన అనుచరుడిగా బ్రిటిష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. మహణీయుల త్యాగాలను ఎప్పటికీ స్మరించుకోవాలని తెలిపారు. వడ్డెర కులస్తుల సమస్యలు, వారి డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ... వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లాలో కలెక్టరేట్లో అధికారికంగా వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అధికారంలోకి వచ్చిన తరువాత వడ్డెర కులస్తుల న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కులాలకు అతీతంగా పేదలను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలను వర్తింపజేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శైలజ, జిల్లా అధికారులు , జిల్లా వడ్డెర కుల సంఘం అధ్యక్షులు గుంజ స్వామి, ఇతర బి.సి. సంఘ నాయకులు, వడ్డెర కులస్తులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్తులు సహకరించాలి

- విద్యాశాఖ జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు

నవతెలంగాణ - ములుగు

రాజేశ్వరరావు పల్లి ప్రభుత్వ పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు గ్రామస్తులు సహకరించాలని విద్యాశాఖ జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు కోరారు. ప్రతీ గ్రామ పంచాయతీలో ఒక పాఠశాల ఉండాలనే నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయం మేరకు జిల్లాలో అట్టి గ్రామాలు ఏవైనా ఉన్నాయా అని మండల విద్యాధికారులను వివరణ కోరగా వెంకటాపూర్ మండలంలో రాజేశ్వరావుపల్లి గ్రామాన్ని పాఠశాల లేని గ్రామ పంచాయితీగా గుర్తించారు. వెనువెంటనే జిల్లా విద్యాశాఖాధికారి సూచన మేరకు గురువారం వెంకటాపూర్ మండలంలోని రాజేశ్వరావుపల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామ సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, అంగన్‌వాడీ టీచర్, యువకులతో మాట్లాడి గ్రామంలో పాఠశాల పునర్‌ప్రారంభం కోసం సహకరించాలని కోరారు. అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ 2013 ఫిబ్రవరిలో పిల్లలు లేక పాఠశాల మూసివేశారని అన్నారు. నేటివరకు టీచర్లు లేక బడి ఈడు పిల్లలంతా ప్రైవేట్ పాఠశాలలకు ములుగు వెళ్తున్నారని తెలిపారు. ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజు మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో పాఠశాల పునః ప్రారంభించడానికి ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తామని విద్యార్థులను స్థానిక పాఠశాలలో చేర్పించి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ అసిస్టెంట్ సెక్రెటరీ యాసం విక్రమ్ రాజ్, వెంకటాపూర్ మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ సోమిడి కరుణాకర్, సీఆర్పీ గుగులోత్ దేవేందర్, సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

రంగాపూర్ కోట కాలువ పనులు పూర్తి చేయాలి : ఆయకట్టు రైతులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

రంగాపురం కోట కాలువరిగేషన్ మరమత్తు పనులు పూర్తి చేయాలని కోట కాలువ ఆయకట్టు రైతులు కోరుకుంటున్నారు. గురువారం బైపరిగేషన్ ప్రాంతం పరిశీలించిన రైతులు ఈ సందర్భంగా మాట్లాడారు. కాలువ మరమ్మత్తుల కోసం 39 లక్షల రూపాయలు మంజూరై ఏడాది కావస్తున్నా పనులను ప్రారంభించకపోవడం సరికాదన్నారు. సంబంధిత గుత్తేదారు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే గత మార్చి నుండి పనులు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. కోట కాలువ లైబందీ ప్రకటించిన రోజు జనవరి 10న కోట కాలువకు నీటిని విడుదల చేస్తామని నీటిపారుదల



శాఖ అధికారులు ప్రకటించారని అన్నారు. నేడు 11వతేదీ వచ్చినప్పటికీ నీటి విడుదలకు జాడేలేదని అన్నారు. వరంగల్ జిల్లా కేంద్రానికి పరిమితమైన అధికారులు ఆయకట్టును కాలువలను చెరువును పట్టించుకోవడంలో అలసత్వం వహిస్తున్నారని అన్నారు. రంగాపురం కాలువ తూములను ఇప్పటి వరకు మూయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని అన్నారు. రైతులే రంగాపురం కాలువ తూములను పూడ్చివేయాలనడంలో అర్థం లేదని, 39 లక్షల రూపాయల పనులు ప్రారంభించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గుత్తేదారుపై ఎతుకు చర్యలు తీసుకోవట్లేదని అన్నారు. కోట కాలువ కింద ఇప్పటివరకు రైతులు నారు పోసుకోకుండా ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు వెంటనే స్పందించి సంబంధిత గుత్తేదారుతో రంగాపురం కాలువ తూములను పూడ్చివేసి కోట కాలువకు నీటిని విడుదల చేయాలని కోరారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ

శుక్రవారం | జనవరి 12, 2024 | www.navatelangana.com

పరపతి సంఘం సభ్యులకు బంగారం పంపిణీ

నవతెలంగాణ-సంగెం



మండలంలోని ఎలుగూరు రంగంపేట గ్రామంలో శ్రీ లక్ష్మి గణపతి పరపతి సంఘం ఐదవ వార్షికోత్సవం సందర్భంగా సభ్యులకు సంఘం తరపున సభ్యత్వం ఉన్న సభ్యునికి 10 గ్రాముల చొప్పున బంగారం గురువారం పంపిణీ చేశారు. 185 మంది సభ్యులు గల ఈ సంఘంలో లక్కీ డీప్ ద్వారా 80 మంది సభ్యులకు 10 గ్రాములు బంగారం పంపిణీ చేశారు. మిగతా సభ్యులకు రాబోయే రెండు నెలల్లో పంపిణీ చేయడం జరుగుతుందని అధ్యక్ష కార్యదర్శులు జనగాం శ్రీనివాస్, ఎర్రబాక శ్రీనివాస్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగాం మల్లికార్జున్, జనగాం రమేష్,శాబోతు శ్రీనివాస, బందెల మల్లేష్, సాంబరాజు అజయ్, కమిటి సభ్యులు ముజ్జిగ అనిల్, మండల రాజేందర్, కోశాధికారి వడ్లకొండ శ్రవణ్,సహాయ కోశాధికారి పసునూటి అశోక్,బోగి రవి,గడ్డం రవి,రెడ్డబోయిన స్వామి,ఇమ్మడి ఎల్లయ్య,గట్ల సత్యం,రావులసదానందం,బోనాల రాజు,మండల లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లుండే నుండే కొత్తకొండ జాతరా

- **నత్త నడకన సాగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులు**

నవతెలంగాణ-భీమదేవరపల్లి

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి చెందిన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఈనెల 10 తేదీ నుండి ప్రారంభమయ్యాయి. 14న భోగి, 15న మకర సంక్రాంతి బండ్ల తిరుగుట, 16న కనుమ పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారు. భక్తులకుఇబ్బందులు జరగకుండా ప్రయాణం జరిగేందుకు రోడ్డు మరమ్మతు పనులు సూచికబోర్డులు అధికారులు ఏర్పాటు చేయించాలి కానీ అవేమి కనబడడం లేదు. ముత్తారం సమీపంలో ఇటుకబట్టీల వద్ద రోడ్డుకోతకు గురైంది, ఆ సమీపంలోనే రోడ్డు పక్కన ముళ్ళపొదలతో కూడిన వ్యవసాయ బావి ఉన్నప్పటికీ ముళ్ళ పొదలు తొలగించలేదు బావి వద్ద సూచిక బోర్డులు పెట్టలేదు. ముత్తారం హవల్దార్‌పల్లి గ్రామాల మధ్య కల్వర్టు వద్ద వర్షాలకు రోడ్డు కోతకు గురై పెద్దగొయ్యిగా ఏర్పడింది. హవల్దార్‌పల్లి, గొల్లపల్లి బస్సు స్టేజ్ మధ్యన రోడ్డు పక్కనే పెద్ద గొయ్యి ఏర్పడినా అవేమీ పూడ్చలేదని కాంట్రాక్టర్ సరిగా మరమ్మత్తుపనులు చేయడంలేదన్నారు.

పాఠశాలల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు









నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండలోని వికాస్ మాస్టర్జీ హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు ఘనం గా జరిగాయి. ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ రాగివాణి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రోజున సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించి మకర సంక్రమణం జరుగుతుందని, ఇది సూర్యుడిని నిత్యం గమనించే వారికి కనపడుతుంది అని, మన పండుగలు అన్ని కూడా ప్రకృతిని ఆరాధించే విధంగా ఆయా పండుగలకు మనం స్వీకరించే ప్రసాదాలు, ఆహారం కూడా మనకు ఆరోగ్యానికి దోహదపడేలా ఉంటుంది అని తెలిపారు. మన తెలుగు సంప్రదాయాలు, భావితరాలకు తెలియచెప్పాలని ఇలాంటి వేడుకలను మాస్టర్జీ వికాస్ హై స్కూల్ లో నిర్వహిస్తున్నాం అని తెలిపారు. చిన్నారులకు భోగి పళ్ళు, విద్యార్థిని లచే చకినాలు చేయడం నేర్పించారు. విద్యార్థులు పతంగుల తయారీ చేసారు, చిన్నారుల నత్యాలు పలువురిని ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కక్కెర్ల నాగరాజు, ఎస్. రజిత, అనూష, స్వాతి, వీర హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో ముగ్గుల పోటీలు

శాయంపేట : మండల కేంద్రంలోని నవోదయ హైస్కూల్లో గురువారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. భోగి మంటలు వేశారు. విద్యార్థులకు సాంస్కతిక కార్యక్రమాల పోటీలతోపాటుముగ్గుల పోటీలు నిర్వహించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మామిడి పద్మ, హెచ్ఎం అనురాధ, ఉపాధ్యాయులు శివ, రాజేందర్, సందీప్, ప్రసూన, స్వాతి, సంధ్య, జయ, నాగలత, సౌమ్య, మౌనిక, ఐశ్వర్య యమున, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్‌డీఎఫ్‌లో ముగ్గుల పోటీలు

పర్వతగిరి : మండలం లోని కల్లెడ వనిత అచ్యుతా పాయ్ విద్యాలయ జూనియర్ కళాశాలలో గురువారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గులపోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కళాశాల విద్యార్థినులు 30 మంది పోటీలలో పాల్గొన్నారు. వీరిలోమొదటి విజేతగా డి. మమత బిపిసి ద్వితీయ సంవత్సరం, రెండవ విజేతగా అమతవర్షిణి బిపిసి ద్వితీయ సంవత్సరం, మూడవ విజేతగా బి.రుచిత ఎంపిసి ప్రథమ సంవత్సరం విద్యార్థినిలు గెలుపొందారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆడేపు జనార్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఏ.రాజు, శ్రీలత,మూర్తి,నాగరాజు, శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, విజెండెర్, ఏఓ యాకాంబ్రం తదితరులు బహుమతులు అందజేశారు.

విజ్ఞాన భారతిలో సంక్రాంతి వేడుకలు

కాశిబుగ్గ : కాశిబుగ్గలోని శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ లో గురువారం రంగోలి, సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ రోజారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు వేలం పాటలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని గోపనపల్లి లో శ్రీ దూడల మల్లిఖార్జున స్వామి ఆలయం లో నేడు ఉదయం 9 గంటలకు కొబ్బరికాయలు, లడ్డు, పులిహోర,మరియు ప్లాట్లు స్థలము వేలం పాటలు దేవస్థానం ఆవరణ నందు నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్య నిర్వహణ అధికారి ఎలపాటి రత్నాకర్ రెడ్డి గురువారం విలేకరులకు తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనే వేలం పాట దారులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఘనంగా పతంగుల పండుగ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా పతంగుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయపర్తి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంనూతి వేణుగోపాలస్వామి హాజరై ర్యాలీని ప్రారంభించారు. గాలిపటాలు ఎగరవేయడం మన సంస్కృతి, సాంప్రదాయానికి నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం అచ్చ సుదర్శన్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాలస్వామి, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య, విద్యా వాలంటీర్లు బాబురావు, పరిషవేణి జ్యోతి, ఆయాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజ్ డంలో ఘనంగా రంగవల్లి వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని విజ్‌డం పాఠశాలలో గురువారం విద్యార్థులకు రంగవల్లి , డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అనుమాండ్ల దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మక విద్యతోపాటు, సజనాత్మకత మరియు ప్రతిభను పెంచడానికి ప్రతి సంవత్సరం వివిధ రకాలైన పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడతామని అన్నారు. తదనంతరం పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్, డైరెక్టర్ సుధాకర్, ఉపాధ్యాయులు బహుమతులు, మెమెంటోలు అందజేసి అభినందించారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని జనగం బాలరాజు, జూలపల్లి నరసయ్య, చీదురు యాకయ్యలు మరణించగా గురువారం కాంగ్రెస్ మండల నాయకులు వారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కూసం రామచందర్,నాయకులు పిన్నింటి సునీల్ రావు, కంటెం సుధాకర్, దారం పూర్ణచందర్, వర్ధినేని సతీష్‌రావు, మేచినేని మాధవరావు, చనమాల నరసయ్య, నరెడ్ల సంతోష్, పోకల శంకర్, రంగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కోలాట కళాబృందం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని సర్వాపురం గ్రామానికి చెందిన శ్రీ మహానంది కోలాట కళాకారుల బృందంచే ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి భోగి అంజలి, కోలాటం కళాబందం నాయకులు కార్యదర్శి భోగి అంజలి, ధోని రంజిత్, భోగి మనోహర్ స్వామి, దండు మొగిలి, పెరువాల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపై కళా ప్రదర్శన

నవతెలంగాణ-నల్లబెల్లి

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు వైఆర్‌జికేర్ ఆధ్వర్యంలో కళారంజని సందీప్ కళాబందం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో హెచ్ఐవిఎయిడ్స్ వ్యాధిపై కళా ప్రదర్శన గురువారం నిర్వహించారు. హెచ్ఐవి వ్యాధి సోకే మార్గాలు నివారణ చర్యల గురించి పాటలు పాడుతూ వివరించారు.ఈ కార్యక్రమంలో వైఆర్‌జికెర్ లింక్ వర్కర్ వీరన్న, లింగన్న, కవిత, కళాకారులు పోలేపాక సందీప్, కరుణాకర్, శంకర్, రజని, వెన్నెల, ప్రజలు పాల్గొన్నారు.

రైల్వే గేటు రెండురోజులు మూసివేత

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని హసన్పర్తి రైల్వే గేటు రెండు రోజులు మూసివేస్తున్నట్లు రైల్వే ఉన్నతాధికారిని తెలిపారు. ఆ మార్గంలో మూడవ లైను పనులు పూర్తికానందున రెండు రోజులు గేటు మూసివేయడం జరుగుతుందని, మార్గం గుండా ప్రయాణాలు సాగించే వాహనదారులు ప్రత్యామ్నాయమార్గంలో ప్రయాణాలు చేయాలన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య


నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని పిట్టకాయలబోడు తండాకు చెందిన దరావత్ రమేష్ (45) కాన్సర్‌తో బాధపడుతూ జీవితంపై విరక్తిచెంది ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై జానీపాషా తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పిట్టకాయలబోడుతండాకు చెందిన దరావత్ రమేష్ (45) గత ఐదేళ్లుగా క్యాన్సర్‌తో బాధపడుతూ ఆసుపత్రులు తిరిగిన ఫలితం లేకపోవడంతో జీవితంపై విరక్తిచెంది బుధవారం రోజున వ్యవసాయబావి వద్ద క్రిమిసంహారక మందు తాగగా ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతిచెందాడన్నారు. మృతుడి భార్య మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని రెడ్లవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ వరంగల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రత్నమాల ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం కల్లబ్ మండల అధ్యక్షులు మాడిదాల రమేష్, ప్రధాన కార్యదర్శులు బండి మన్‌మోహన్‌రెడ్డి, కోశాధికారి అనబోతుల విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు సునిల్‌కుమార్, సురేష్, సుదర్శన్, దశరథ్, హరిత, మమత, గోస్‌పాషా, శ్రీనివాస్‌లు విద్యార్థులకు పుస్తకాలను అందించారు. కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.



యువతకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

నవతెలంగాణ-వరంగల్

రోడ్డు భద్రత అవగాహనపై నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ కళాశా లలలో నేడు వర్క్‌షాప్ నిర్వహించారు. రోడ్డు భద్రత నియమాలపై యువతకు ప్రత్యక్ష అవగా హన కల్పించడంలో భాగంగా ట్రాఫిక్ సిబ్బందితో శిక్షణ నిర్వహించడంతో పాటుగా సందేహాల నివ త్తి చేపట్టారు.ఈనెల 11 నుంచి 17 వరకు నిర్వహి స్తున్న నేషనల్ యూత్ వీక్ లో భాగంగా రహదారి భద్రత అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నా రు. మొదటిరోజు కార్యక్రమంలో భాగంగా లక్నేపల్లి లోని బాలజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్), ఉర్సుగుట్టలోని తాళ్ల పద్మావతి ఫార్మసీ కాలేజీలలో నేడు వర్క్ షాప్ నిర్వహించారు. రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ విధానంగా కాకుండా సామాజిక ఉద్యమంగా ముందుకు సాగా లని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల ప్రకటిం చారు.

ఈ నేపథ్యంలో విద్యార్థులను భాగస్వా మ్యం చేసేందుకు, రోడ్డు భద్రతలో గురిం చి యువతకు భాగస్వామ్యం కల్పించడంలో భాగంగా దేశవ్యాప్తంగా యూత్ వీక్ నిర్వహిస్తు న్నారు. ఇందులో భాగంగా పై రెండూ కళాశాలలో ట్రాఫిక్ అధికారులు, సిబ్బందితో కలిసి రోడ్డు భద్రత నియమాలపై వర్క్‌షాప్ నిర్వహించారు. రోడ్డు భద్ర త నియమాలపై అవగాహనతో పాటుగా లైసెన్స్ పొందడం వంటివి రవాణ మరియు ట్రాఫిక్ ఉన్న తాధికారులుసిబ్బంది వివరించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించకపోవడం వల్ల ప్రతి ఏటా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. గ్రామాలలోని ప్రజ లకు రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించిని ప్రమాదాలను నివారించాలని కోరారు. ఈ సంద ర్భంగా హాజరైన వారికి టీ షర్టులు, క్యాప్‌లు పంపి ణీ చేశారు. శిక్షణ పొందిన మైభారత్ వాలంటీర్లు ట్రాఫిక్ సిబ్బందికి సహకరిస్తూ వాలంటీర్లుగా సేవ లు అందించనున్నారు. తాళ్ల పద్మావతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిషన్స్ చైర్మన్ టి.మల్లేషం, డైరెక్టర్ డాక్టర్ టి.వరుణ్, ప్రిన్సిపల్ డాక్టర్ జూపల్లి వెంకటేశ్వ రరావు, ఎంవీఐ వరంగల్ కే రవీందర్, ట్రాఫిక్ సర్కి ల్ ఇన్‌స్పెక్టర్ పి.వెంకన్న నెహ్రూ యువకేంద్ర జిల్లా అధికారి అన్వేష్ చింతల, ఎన్‌సీసీ అధ్యాపకులు, ఎన్‌వైకే వాలంటీర్లు, పెద్ద సంఖ్యలో యువత, విద్యార్థులు పాల్గొన్నారు. బాలాజీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ వి.రాజేంద్రప్రసాద్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ వీఎస్.హరిహరన్, డీన్ అకా డమిక్స్ డాక్టర్ వి.నారాయణ్, నర్సంపేట సర్కిల్ ఇన్‌పెక్టర్ ఎస్.రవికుమార్, ఎస్ఐ రాజు, ఎంవీఐ శాలిని, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. వర్ధన్న పేట మండలంలోని ఇల్లంద గ్రామంలో పద్మాశాలి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రోడ్ సేఫ్టీ అవేరెనెస్ వీక్ నిర్వహించారు. వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్, ఎంపీటీసీ గొడిశాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ మడ్డి రాజ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం తాండ్ర రాజేందర్, టీంలీడర్ సంపత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని మండల నోడల్ అధికారి జి.లింగారెడ్డి అన్నారు. మండలంలోని జడ్పిహెచ్ఎస్ ఏనుగల్లు పాఠశాలలో గురువారం వీడ్కోలు సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా పాఠశాలలో గత 8 ఏళ్లు ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై గంగాదేవి పల్లి ఉన్నత పాఠశాల కి వెళ్ళిన కల్లూరి వెంకటేశ్వర్లుకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఏనుగల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు శాలువాలు మెమొంటోలతో వేంకటేశ్వర్లును సత్కరించారు.

కామ్రేడ్ నారగోని మల్లికాంబకు విప్లవ జోహార్లు

నవతెలంగాణ-సంగెం

మండలంలోని ఎలుగూరు రంగంపేట గ్రామంలో ఎంసిపిఐ పార్టీ సభ్యురాలు అమరజీవి కామ్రేడ్ నారగోని మల్లికాంబ సంస్మరణ సభ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.ఈ సంస్మరణ సభకు కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ గోనె కుమారస్వామి హాజరై మాట్లాడుతూ పేదల పక్షాన, మహిళల పక్షాన అనేక ఉద్యమాలు చేస్తూ, భర్తకు తోడుగా ఉంటూ గ్రామాల సమస్యలను ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులతో చర్చించి పార్టీని ముందుంచేదన్నారు. కార్యకర్తకు అండగా ఉండి ధైర్యం చెబుతూ ప్రజా సమస్యలపై పోరాటం చేసేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మంద రవి,ఎండి ఇస్మాయిల్,గీసుకొండ మండల కార్యదర్శి కందికొండ కుమారస్వామి,రైతు సంఘం నాయకులు గోనే రామచందర్,ఎర్రబోతుల సాంబయ్య, జక్క అశోక్,వరికెల రాములు, మండల ఐలయ్య, సాంబయ్య, సదానందం, వీరమల్లు, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

లాల్ బహదూర్ శాస్త్రికి నివాళులు

నవతెలంగాణ-కాజీపేట

మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి 58 వర్ధంతి కార్యక్రమన్ని తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ అధ్వర్యంలో కాజీపేట ఈఎల్ఎస్ రైల్వే క్వార్టర్స్ నందుగలలాల్ బహదూర్ శాస్త్రి విగ్రహము వద్ద గురువారం నిర్వహించగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎస్ఈ సిగ్నల్ అధికారి ఊర్మిళ, రైల్వే ఉద్యోగులు, రిటైర్డ్ రైల్వే ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కోండ్ర నర్సింగారావు, కో కన్వీనర్లు గుర్రపు సుధాకర్ రావు, లక్ష్మి నారాయణ, కరుణాకర చారి, సుదర్శన్, టోనీ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ మారోజు వీరన్న 62వ జయంతి

నవతెలంగాణ-ఆత్మకూరు

పీడిత జన సామాజిక విప్లవకారుడు మలిదశ తెలంగాణ పోరాట ఆద్యుడు మారోజు వీరన్న అని దళిత బహుజన కూలీ రైతు సంఘం కన్వీనర్ పిట్టల రాజమౌళి అన్నారు. గురువారం మండలంలోని ఆత్మకూరు, పెద్దాపూర్, నీరుకుళ్ళ గ్రామాల్లో దళిత బహుజన కూలి రైతు సంఘం కన్వీనర్ పిట్టల రాజమౌళి ఆధ్వర్యంలో కామ్రేడ్ మారోజు వీరన్న 62వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నీరుకుళ్ళ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వీరన్న జయంతి వేడుకల కర పత్రాలు ఆవిష్కరించారు. ఈనెల 31న ముగింపు సభగా సూర్యాపేట జిల్లా పబ్లిక్‌ఫంక్షన్ హాల్‌లో వీరన్న జయంతి సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు పొనుగోటి సత్యనారాయణ, పొనుగోటి కోటి, కిరణ్, చారి, సంఘం నాయకులు సంతోష్, మల్లా చారి, సిద్ధోజు రవి, సిపి యూఎస్ఐ జిల్లా నాయకులు వీరస్వామి, కిరణ్, సురేష్, రవి పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబురాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పర్వతగిరి

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబురాలను విజయవంతం చేయాలని మండల నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి అన్నారు. మండలంలోని ఏనుగల్లులో జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ చెకుముకి సైన్స్ సంబురాలు విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి సైన్సులో ప్రావీణ్యత, సజనాత్మకత శక్తిని వెలికితీయడానికీ, శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించడానికీ తోడ్పడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల జన విజ్ఞాన వేదిక కన్వీనర్ పాక శ్రీనివాస్, శ్రీనివాస్, హైమావతి, సైన్స్ కన్వీనర్ నరసింహారావు, రాములు, సదయ్య, అశోక్, కుమారస్వామి, భారతి, ఫణి కుమార్, జయ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగెం

మండలంలోని గవిచర్ల ఆదర్శ పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం 2024-25 గాను ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ రెహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. మోడల్ స్కూల్ లో ఆరవతరగతిలో 100 సీట్లు, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఏర్పడబోయే ఖాళీలను భర్తీ చేయడానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఆరవ తరగతి, 7నుండి10వ తరగతి అడ్మిషన్ కోసం జనవరి 12 నుండి ఫిబ్రవరి 22 వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంగెం మండలానికి చెందిన విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునని, ఓసి విద్యార్థులు రూ.200లు, బీసీ,ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు రూ.125 లు ప్రవేశ రుసుము ఆన్ లైన్ ద్వారా కట్టవలసి ఉంటుందన్నారు.ఏప్రిల్ 1వ తేది నుండి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొని, ఏప్రిల్ 7న జరిగే ప్రవేశ పరీక్షకు హాజరు కావాలన్నారు.

నేషనల్ లెవెల్ హ్యాండ్ బాల్ పోటీలకు సమీనా

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని నేరేడుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సయ్యద్ సమీనా నేషనల్ లెవల్ హ్యాండ్ బాల్‌కు సెలెక్ట్ అయినట్లు పాఠశాల హెచ్ఎం అల్లం మాధవి తెలిపారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లాలో రాష్ట్రస్థాయి అండర్-17 విభాగంలో బాలబాలికలకు హ్యాండ్‌బాల్ పోటీల్లో సమీనాఅద్భుతమైన ఆటను ప్రదర్శించి నేషనల్ స్థాయికి ఎంపిక అయ్యిందన్నారు. మధ్యప్రదేశ్‌లోని సుజాల్పూర్ పట్టణం లో ఈ నెల 14నుంచి 19 వరకు జరిగే నేషనల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. గురువారం శాయంపేట ఇంచార్జి ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆత్మకూర్ ఏపీఓ రాజిరెడ్డి, పీఈటీ జట్టి రాజేశ్వర్, ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు సమీనాను అభినందించారు.

శివానిలో ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ భీమారంలో శివాని జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఫేర్వెల్ పార్టీ ఘనంగా నిర్వ హించారు. హను మ కొండభీమారం 55వ డివిజన్లో చింతగట్టు క్యాంపులోని యంన్టీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించినఈ కార్యక్రమంలో జబర్దస్త్‌టీం, కిస్మత్ సినిమాఆర్టిస్టులు పాల్గొని విద్యార్థులను ఉర్రూతలూగించారు. విద్యార్థులు డాన్స్‌చేస్తూ పాటలతో ఆనందంగా గడి పారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి మాట్లాడుతూ విద్యార్థుల విజయానికి ఆత్మవిశ్వాసం ఎంత ము ఖ్యమైనదో అదే విధంగా ఆత్మవిశ్వాసానికి సాధన కూడా అంతే ముఖ్య మని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమోహన్, డైరెక్టర్లు సురేందర్ రెడ్డి, రమేష్, రాజు, సంతోష్ రెడ్డి, మురళీధర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు బియ్యం పంపిణీ

ఎల్కతుర్తి : మండలంలోని కేశవపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన గడికొప్పుల శాంతమ్మ, చల్లూరి వరమ్మ కుటుంబ సభ్యులను తంగళ్ళపల్లి రమేష్ పరామర్శించి వారికి 50 కిలోలబియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ పరామర్శలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, ఎల్తూరి రత్నాకర్, కేశవాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకులు ఉన్నారు.

ఫాస్ఫేట్ ఎరువును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఖానాపురం

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఖానాపురంలో ఫాస్పేట్ ఎరువు బస్తాలు అందుబాటులో ఉన్నాయని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు భోగ శ్రీనివాస్ అన్నారు. అనంతరం మండల రైతులకు వారు పలు సూచనలు చేశారు. చౌడుబారిన భూములలో ఫాస్పేట్ ఎరువును వాడినట్లయితే రైతులకు అధిక పంటల దిగుబడి అందుతుందన్నారు.

నాలుగో తరగతి ఉద్యోగుల ఎన్నికలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

నాలుగో తరగతి ఉద్యోగుల సమితి ఎన్నికలు ఈనెల 13న శనివారం నిర్వహించనున్నట్లు వర్ధన్నపేట సమితి అధ్యక్షులు బోలేసే వాలీ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్ధన్న పేట సమితి పరిధిలోని రాయపర్తి పర్వతగిరి వర్ధన్నపేట మండలాలకు చెందిన నాలుగో తరగతి ఉద్యోగులు(అటెండర్లు) సమితి ఎన్నికలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా హెడేక్ కమిటీ అధ్యక్షులు ఎల్ సంతోష్ కార్యదర్శి బోలే షావలి కోశాధికారి ఏ కుమారస్వామిలు హాజరుకానున్నట్లు తెలిపారు.

ఎన్నికల అధికారులుగా ఎర్ర శ్రీనివాస్, పి.వెంకట్రావులు వ్యవహరిస్తున్నట్లు బోలేసేవాలీ పేర్కొన్నారు. మూడు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, మండల పరిషత్ కార్యాలయంలో పనిచేసే అటెండర్లు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన హిట్ అండ్ రన్ చట్టం అమలును వ్యతిరేకిస్తూ వరంగల్ జిల్లా డ్రైవర్స్ యూనియన్ పిలుపుమేరకు మండల కేంద్రంలో నెక్కొండ- నర్సంపేట ప్రధాన రహదారిపై సిద్దార్థ గురుకుల పాఠశాలల బస్సులను నడుపుతున్న డ్రైవర్, క్లీనర్ లు ధర్నా రాస్తారోకో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా డ్రైవర్స్ యూనియన్ మండల అధ్యకషుడు పాశం మల్లికార్జున్. మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జీ ఓ నం 304. ఏ, ను వెంటనే రద్దు చేయాలన్నారు. బస్‌లు నదేపేటపుడు జాకెట్ జరిగితే డ్రైవర్ కు 10 సంవత్సరాలు జైలు శిక్ష 7 లక్షల జరిమానా విధిస్తూ ప్రభుత్వం నిర్ణయించిన చట్టాన్ని వెంటనే విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు లక్కరాజు, కార్యదర్శి వేణు, టేకుల స్వామి, ప్రశాంత్, అనిల్, స్వామి, వీరేందర్, మల్లయ్య ,రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

నవతెలంగాణ-రాయపర్తి

గ్రామాల్లో, తండాలో ప్రజల ప్రాణాలను హరిస్తున్న గుడుంబాను అరికట్టడానికి గురువారం వరంగల్ జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరెంట్ మురళీధర్ ఆధ్వర్యంలో మండలంలోని గుబ్బేడి తండాలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 10 లీటర్ల నాటు సారాను, 500 లీటర్ల బెల్లం పట్టుకొని ధ్వంసం చేశారు. గుడుంబా తయారీ, విక్రయదారులను ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం మురళీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గుడుంబా తయారు చేసిన లేదా విక్రయించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నాటు సారాతో ఆరోగ్యాలు చిన్నభిన్నమై అర్ధాంతరంగా అకాల మరణం చెందుతారని వివరించారు. తండాలో ఇప్పటికైనా నాటు సారా తయారీ విక్రయాలను నిలిపివేయాలన్నారు. ఆయనతోపాటు టాస్క్ ఫోర్స్ ఆఫీసర్ రమేష్ చందర్, వర్ధన్నపేట ఎక్సైజ్ సిఐ స్వరూప సిబ్బంది పాల్గొన్నారు.

ఒలంపియాడ్ స్కూల్లో సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం సోమిడి శివారులోని తాళ్ల పద్మావతి ఒలంపియాడ్ స్కూల్ నందు గురువారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ముగ్గుల పోటీలు, గాలిపటాలు ఎగురవేశారు, గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా పాఠశాల ప్రాంగణంలో పిల్లో గంగిరెద్దులు మొదలగు నమూనాలను తయారుచేసి ప్రదర్శించారు, అనంతరం విద్యార్థులు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తాళ్ల మల్లేశం, డైరెక్టర్లు తాళ్ల వంశీ, చైతన్య, కోఆర్డినేటర్ అఫ్జల్ ఉన్నిస, మహేందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, యామిని అధ్యాపక బందం విద్యార్థులు పాల్గొన్నారు.

పెయింటర్స్ యూనియన్ ఎన్నికలు ఏకగ్రీవం

నెక్కొండ : మండల రెయిన్‌బో పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులుగా ఈదునూరి అనిల్, కార్యదర్శిగా మైదంరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల ఇంచార్జ్ కందిక చెన్నకేశవులు తెలిపారు. గౌరవాధ్యక్షులుగా లైశెట్టి వినయ్, ఈదునూరి దిలీప్, గడ్డం యాదగిరి, సింగం కరుణాకర్, పోలిశెట్టి విజయ్, మాంకాల మధు, కందిక శ్రీనివాస్, సింగం ప్రశాంత్‌తోపాటు ఉపాధ్యక్షులుగా మాతంగి కల్యాన్, మందా అజ య్, తాటికాయల యాకయ్య కొంగర రవి, సింగారపు అశోక్, ఎల్లయ్య, వెంకటేశ్, శ్యామ్, కోశాధికారిగా సంపత్‌లతోపాటు తదితరులను ఎన్నుకున్నారు.

లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



భారతరత్న అవార్డు గ్రహీత, భారతదేశ రెండవ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి వేడుకలు జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య ఆధ్వర్యంలో గురువారం మండలంలోని కొయ్యూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఉద్యమ కారుడు ఒడ్డెర ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జై జవాన్ జై కిసాన్ అంటూ పోరాడిన స్వతంత్ర సమరయోధుడు లాల్ బహు దూర్ శాస్త్రి, ఎన్నో పోరాటాలు,ఉద్యమాలు చేసిన ఘనత ఒబన్న దని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు అడ్డూరి తిరుపతి, సతీష్, ఎస్టి, ఎస్సీ సంఘం నాయకులు నారాయణ, దామెర ముత్తన్న, లచ్చన్న, సమ్మరాజు, మహిళ నాయకురాలు రజిత పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబాలకు షాదీ ముబారక్ వరం

నవతెలంగాణ-మహదేవపూర్

నిరుపేద కుటుంబాలకు షాదీ ముబారక్ ఒక వరమని ఎంపీపీ రాణి బాయ్ జెడ్పీపటీసీ గుడల అరుణ అన్నారు. గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నలుగురు ముస్లిం కుటుంబాలకు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మీ రాజయ్య, జూనియర్ అసిస్టెంట్ రఘు లబ్ధిదారులు పాల్గొన్నారు.



వాడబలిజలను ఆదుకోవాలి : గార ఆనంద్

నవతెలంగాణ-మంగపేట

చేపల వేట ప్రధాన వృత్తిగా జీవనం కొనసాగిస్తున్న వాడ బలిజలకు ప్రభుత్వం రుణాలను మంజూరు చేసి ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గార ఆనంద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పొదుమూరు వీధిలో వాడబలిజ సేవా సంగం మండల అధ్యక్షుడు ఎర్రావుల రమేష్ అధ్యక్షతన సభ్యత్వాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఆనంద్ హాజరై మాట్లాడుతూ సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడిన వాడబలిజలంతా సంఘటితమై పురోభివృద్ధి కోసం ఉద్యమించాలన్నారు. తమకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలను మంజూరు చేయడంతో పాటు వలలను, వాహనాలను అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాడబలిజ సేవా సంగం నాయకులు గగ్గూరి మహేష్, కలల రాంబాబు, తోట తిరుపతి, ఏట్ల లక్ష్మణ్, బద్ది సమ్మయ్య, బొల్లే రాములు, బొల్లే శ్రీను, పాపారావు, గణేష్, వెంకటేష్, లాలయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



స.హ చట్టాన్ని ఆయుధంగా వాడుకోవాలి

తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, ఎంపీడీఓ రవిందర్‌నాథ్

నవతెలంగాణ-మహాదేవపూర్

సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా వాడుకుంటూ, అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తహసీల్ధార్ లక్ష్మీ రాజయ్య, ఎంపీడీఓ రవిందర్‌నాథ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక తహసీల్ధార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించి వారు మాట్లాడారు.ప్రతి ఒక్కరూ అవినీతి నిర్మూలనకు నడుం బిగించాలన్నారు. పాలనలో పారదర్శకత అధికారుల్లో జవాబుదారితనం ఉండాలని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక మల్హర్ మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ మల్హర్ మండల ఉపాధ్యక్షుడు చొప్పరి రాజయ్య, ప్రధాన కార్యదర్శి శేనిగల లక్ష్మన్, కార్యదర్శి బండి సుధాకర్ ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్బీఐ క్యాలెండర్‌లు పంపిణీ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలకేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మొగుళ్లపల్లి బ్రాంచ్ మేనేజర్ ధర్మరాజు నూతన సంవత్సరానికి సంబందించిన ఎస్‌బిఐ క్యాలెండర్ లు, డైరీని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాముతో పాటు వినియోగదారులకు గురువారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ ఎస్‌బిఐ ఖాతాదారులు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నూతన సంవత్సరంలో ఖాతాదారులు ఆర్థికంగా అభివృ ద్ధి చెందాలని సూచించారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - ములుగు



వెంకటాపూర్ మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో ఎస్టీయూ వెంకటాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల విద్యా శాఖ అధికారి సామల శ్రీనివాసులు ఎస్టీయు క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం వివిధ పాఠశాలలో క్యాలెండర్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ టీచర్స్ యూనియన్ వెంకటాపూర్ మండలశాఖ అధ్యక్షుడు లకావత్ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గజవెల్లి విష్ణు జిల్లా కార్యదర్శులు చెవుల మహేష్, లవనిక,మండల అసోసియేట్ అధ్యక్షుడు రమేష్, ఆర్థిక కార్యదర్శి బిళ్ళ స్రవంత్, ఎంఆర్సీ సిబ్బంది కరుణాకర్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -మహాముత్తారం

పీఆర్టీయూ మహాముత్తారం మండలశాఖ ఆధ్వర్యంలో పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, మండల నోడల్ అధికారి సంజీవరెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య రవి నాయక్, ప్రధాన కార్యదర్శి రామ్ సింగ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జయమధుకర్ రావు, రాష్ట్ర కార్యదర్శి మల్లేష్, మండల అసోసియేట్ అధ్యక్షులు అజ్మీరా రవీందర్,దేవ్ సింగ్, రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.



పిల్లల గుణాత్మక విద్యకు డీఎన్ఆర్ ట్రస్ట్ చేయూత

మండలంలోని 600 మంది విద్యార్థులకు గణిత వర్క్ బుక్స్ పంపిణి
డీఎన్ఆర్ ట్రస్ట్ అధినేత దొడ్డ ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ- ములుగు

డిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత దొడ్డ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ములుగు, వెంకటాపూర్ మండలాల్లో గల 13 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 నుండి 10వ తరగతి చదువుతున్న 790 మంది విద్యార్థులకు గణితంలో పప్రాథమిక గణిత భావనల పై పట్టు సాధించేందుకు రూపొందించిన గణిత వర్క్ బుక్‌లను ఉచితంగా గురువారం అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధినేత దొడ్డ ప్రతాప్ రెడ్డి మట్లాడుతూ కరోనా ప్రభావంతో అభ్యాసన సం



క్షోభం ఏర్పడి, ఉన్నత పాఠశాల స్థాయి విద్యార్థులు భాషా, గణితంలో ప్రాథమిక భావనలపై పట్టుకుని కోల్పోయారన్నారు. అభ్యసనంలో వెనుకబడిన నేపథ్యంలో పిల్లల అభ్యసనాభివద్దికి తోడ్పడాలని ములుగు వంటి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు గుణాత్మక విద్య అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ములుగులో ఉన్న గణిత రిసోర్స్ పర్సన్ లు కందాల రామయ్య ,సైకం శ్రీనివాస్ రెడ్డి ల సూచన మేరకు సుమారు రూ.59,000 విలువైన వర్క్ బుక్‌లను అందించారని తెలిపారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులు,ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు వినియోగించుకోవాలన్నారు. ములుగు మండలం లోని ప్రధానోపాధ్యయులు, గణిత ఉపాధ్యాయులు తరుపున డీసీఈబీ సెక్రెటరీ విజయమ్మ ఎంఈఓ సామల శ్రీనివాస్ మాట్లాడుతూ రిసోర్స్ పర్సన్స్ రామయ్య, శ్రీనివాస్ రెడ్డి రూపకల్పన చేసిన గణిత వర్క్ బుక్స్, పిల్లల్లో ప్రాథమిక గణిత భావనలు అభివృద్ధికి ఉపయోగ పడుతుందని అన్నారు. అనంతరం ట్రస్ట్ వారికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వాలంటీర్ రాజు, ప్రధానోపాధ్యయులు, గణిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వపాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-గణపురం

తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండగ అని గణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేసు సతీష్ కుమార్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూలం కుమారస్వామి గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యూపీఎస్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలో వేసిన రంగవల్లులు



ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఆట పాటలతో నృత్యాలు చేస్తూ అలరించారు. అనంతరం రంగవల్లల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూలం కుమారస్వామి, ఉపాధ్యాయులు భరత్ కుమార్ కుమారస్వామి, షకీరా బేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, దేవేందర్, సదానందం, అమ్జద్ పాషా, అనిత, నర్సింహమూర్తి, భాస్కర్, చంద్రమౌళి, శ్రీదేవి, కోమల అటెండర్లు సరోజన నారగాని శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతి మృతి పార్టీకి తీరని లోటు : కాంగ్రెస్ పార్టీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పడిగ పార్వతి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. గురువారం మండలంలోని కాకర్ల మడత గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన పార్వతికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ... పార్వతి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్వతి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సేవలు చేసిందని, కాంగ్రెస్ పార్టీ మంచి నాయకురాలిని కోల్పోయిందని అన్నారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ములుగు మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా,



మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, కనతల నాగేందర్ రావు, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

వివిధ హోదాల్లో పార్వతి కృషి..

మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బడిగా పార్వతి గురువారం తెల్లవారు జామున వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పడిగ పార్వతి మండలంలోని కాకర్ల మడత గ్రామానికి చెందిన వ్యక్తి సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్త మొదలుకొని జిల్లాస్థాయి క్యాడర్ వరకు వివిధ హోదాల్లో పనిచేశారు. కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీ అభివద్ధి కోసం అహర్నిశలు కష్టి చేశారు. పార్వతి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఉదయం కళ్ళుమూశారు. కాంగ్రెస్ పార్టీ కోసం అభివద్ధి కొరకు ఎంతో శ్రమించిన పార్వతి మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా నాయకులు అధ్యక్షుడు పైడాకుల అశోక్ జిల్లా కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ అన్నారు. మండలంలో ఎంతో పేరు ప్రఖ్యాతను సంపాదించిన పార్వతి మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

నవతెలంగాణ -ములుగు

వడ్డే ఓబన్న జయంతి పురస్కరించుకొని ములుగు సంక్షేమ భవన్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధ్వార్యంలో గురువారం వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా అడిషినల్ కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న వంటి వీరులను చూడలేదని కోనియాడారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎస్ లక్ష్మన్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న భారతదేశ దేశభక్తి చరిత్రలో సముచిత ఖ్యాతిని పొందారని కోనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర సంఘ రాష్ట్ర జేఏసీ కన్వినర్ తురక వీరబాబు, జిల్లా జేఏసీ సంఘ అధ్యక్షులు అలకుంట్ల రమేష్ , జిల్లా సంఘ ఉపదక్షులు గొల్లెన సారంగపాణి, మల్లంపల్లి మండల అధక్షులు గొల్లెన సంతోష్, సంక్షేమ భవన కార్యాలయ సిబ్బంది. బిసి వెల్ఫేర్



శాఖా ఉద్యోగులు రేణుక,మానస ,సరిత, జి.గోపాల్ చారి ,రత్నాకర్ ,గణేష్ నాలుగవ తరగతుల ఉద్యోగులు, విలేకరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి, సంక్రాతి ముగ్గుల పోటీలు

నవతెలంగాణ - ములుగు

బరిగల్లపల్లి ఎంపీపీస్ పాఠశాలలో లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు,ముగ్గుల పోటీలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ గరిగ లత నర్సింగరావు హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులు సర్పంచ్ మొదటగా స్వామి వివేకానంద ఫోటోకు పూల మాలతో నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్త పల్లి పోషన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశం లో సర్పంచ్ మాట్లాడారు. మన పాఠశాలలో ముగ్గుల పోటీలతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల లో విద్యా బోధన తో పాటు వినూత్న కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందించదగ్గ విషయం అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్లనే విద్యార్థులు 100 శాతం హాజరు అవుతున్నారన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రపంచం వ్యాప్తంగా భరతదేశానికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు స్వామి వివేకానంద అన్నారు. వివేకుని బాటలో నడుస్తూ ప్రతి ఒక్కరిని మేల్కొలుపుతున్నారన్నారు. ప్రతి నెల 100 శాతం



హాజరయ్యే విద్యార్థులకు బహుమతులు ఇస్తామన్నారు. డిసెంబర్‌లో 11 మంది విద్యార్థులు 100 శాతం హాజరైనందున వారికి సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారికీ కూడా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్, మంద రాజు, అంగన్‌వాడీ టీచర్ ప్రమీల, శిరీష పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్ పరామర్శ

నవతెలంగాణ - ములుగు

ములుగు మండల పెగడపల్లి గ్రామానికి చెందిన మీసుగు సాంబయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని, గోవిందరావుపేట మండల తాతయ్యపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడిగ పార్వతి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పరామర్శించారు. పార్వతి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్వతి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సేవలు చేసిందని, కాంగ్రెస్ పార్టీ మంచి నాయకురాలిని కోల్పోయిందని అన్నారు. వారి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. అనంతరం మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్



కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, ఐఎన్టిసి జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ములుగు మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, కనతల నాగేందర్ రావు, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు టీ షర్ట్స్ బహూకరణ

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాదం ప్రవీణ్

నవతెలంగాణ-ములుగు

వరంగల్ జిల్లా కేంద్రంలోని జేఎన్ఎం స్టేడియంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు వెళ్తున్న ములుగు జిల్లా కబడ్డీ క్రీడా కారులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదం ప్రవీణ్ గురువారం టీ షర్ట్స్ బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో రాణించి జిల్లాకు తల్లి దండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. క్రీడల్లో రాణించిన వారికి ప్రోత్సాహాలు లభిస్తాయని, తన వంతు ప్రోత్సహం ఎప్పటికీ ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ జనార్ధన్ పాల్గొన్నారు.



ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని గొల్లవాడకు చెందిన జాగారి మహేశ్వరీ, జాగారి శిరీష, బియ్యం మహేందర్ ముగ్గురు ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు మధ్యలో మానేసి కూలి పనికి వెళ్తున్నారు. జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద పిల్లలకు పరీక్ష ఫీజు కడుతున్నారని తెలుసుకొని జయశంకర్ ఫౌండేషన్ వారికి ఫోన్ చేయగా చైర్మన్ అయిలి మారుతి స్పందించారు. గురువారం మహాదేవపూర్ ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి ఆ ముగ్గురికి ఓపెన్ టెన్త్ పరీక్ష ఫీజు చెల్లించి చేయూతనందించారు. అనంతరం చైర్మన్ అయిలి మారుతీ మాట్లాడుతూ వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు. చదువుతోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, పేదరికం నిర్మూలించొచ్చని తెలిపారు.

కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పూజలు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా గురువారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రివేణి సంగమం జలాభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించారు.



పాఠశాల విద్యార్థినికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-టేకుమట్ల

మండల కేంద్రానికి చెందిన మత్స్య సౌమ్య తల్లి సరిత అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. గురువారం స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.8500 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేందర్, రాములు, నాగరాజు, రాకేష్ రెడ్డి. ఉన్నత పాఠశాల, ఉపాధ్యాయులు సుధాకర్ ప్రకాష్, రంగారెడ్డి, తిరుపతి, పంకజ విద్యా రాణి, రహిమ పాల్గొన్నారు.

లబ్ధిదారుకు ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-మహాముత్తారం



మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామానికి చెందిన దాడిగెల సధి నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తెలుపగా స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 1లక్ష 25 వేల విలువైన ఎల్ ఓసి మంజూరు చేయించారు. మంత్రి ఆస్పత్రి సహాయకులు గురువారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసీ అందజేశారు.

'జననేత సచిన్‌కు పెద్దపల్లి ఎంపీ టికెట్ ఇవ్వాలి'

నవతెలంగాణ -మహాముత్తారం



కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గా గొమాసే సచిన్ (నేతకానీ)ని ప్రకటించాలని జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా బంజారా గిరిజన సమైక్య సంఘ ప్రధాన కార్యదర్శి మహాముత్తారం కాంగ్రెస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ రూబిన్ నాయక్ కోరారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. బడుగు బలహీన వర్గాల కొరకు పార్లమెంట్ పరిధిలో అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ నేటి యువతకి ఆదర్శంగా సచిన్ నిలుస్తున్నారని అన్నారు. కరోనా కాలంలో పేదలకు నిత్యవసరాలు సరుకులు మాస్కులు, శానిటైజర్స్, సబ్బులు పంపిణి చేసి ఉదారత చాటుకున్నారని అన్నారు. సంద్రుపల్లి గ్రామంలో రేషన్ షాప్ ఏర్పాటు చేయించి గ్రామస్తుల కష్టాలు తీర్చారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన జాతులను ఏకం చేసి వారి ఓటు బ్యాంక్ కాంగ్రెస్ వైపు మల్లడంలో కీలక భూమిక పోషించారని అన్నారు. నిత్యం సేవ కార్యక్రమాలు చేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న సచిన్‌కు పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ ఇస్తే భారీ మెజారిటీ తో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, సీనియర్ నాయకులు రమ ణాకర్, రాజునాయక్, రవీందర్ నేత, చంద్రయ్య గోగు, రాజబాబు నేత తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని కొరికిశాల మోడల్ స్కూల్ లో 2024?25 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో 100 సీట్లకు, 7నుండి10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ హైమావతి తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 12 నుండి వచ్చే నెల ఫిబ్రవరి 22 వరకు www.telanganams.cgg.gov.in వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మహాముత్తారం : మహాముత్తారం మండల పరిధి దొబ్బలపాడు లో మోడల్ స్కూల్ లో 2024-2025 విద్యాసంవత్సరానికి గాను ఆరవ తరగతిలో 100 సీట్లకు, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాజు ఆలోతు తెలిపారు. విద్యార్థులు www.telanganams.cgg.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 12 నుండి ఫిబ్రవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9705510100-9849512699లో సంప్రదించాలని అయన పేర్కొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి అందించేందుకే...

- వికసిత్ భారత సంకల్ప యాత్ర
- కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ సంచాలకులు యోగేష్ మోహన్ దీక్షిత్

నవతెలంగాణ-భూపాలపల్లి

అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి అందించేందుకు వికసిత్ భారత సంకల్ప యాత్ర చేపడుతున్నామని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ సంచాలకులు యోగేష్ మోహన్ దీక్షిత్ అన్నారు. గురువారం కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ సంచాలకులు యోగేష్ మోహన్ దీక్షిత్ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర అమలు తీరుపై జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగేష్ మోహన్ దీక్షిత్ మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో ఈ యాత్ర విజయవంతంగా నిర్వహిస్తూ ప్రభుత్వ చేసే కార్యక్రమాలు ప్రజలకు వివరంగా తెలియజేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు



చేసే పథకాలకు అర్హులైన వారందరికీ ఆ లబ్ధి చేకూరాలని అన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ప్రతి గ్రామంలో గడువులోగా వికసిత భారత్ సంకల్ప యాత్ర జరగాలని అన్నారు. ముద్ర రుణాలు, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం మొదలగు వాటిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దష్టి సారించి వాటి లక్ష్యాలను పూర్తిస్థాయిలో నెరవేరే విధంగా చూడాలని కోరారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు వికసిత భారత్ సంకల్ప యాత్ర కింద భూపాలపల్లి జిల్లాలో 3 వాహనాలు ప్రతి రోజూ 3 ప్రాంతాలలో పర్యటిస్తున్నాయని అన్నారు. భూపాలపల్లి జిల్లాలో ఇప్పటివరకు 153 కార్యక్రమాలను వికసిత భారత్ సంకల్ప యాత్ర కింద చేపట్టామని, ప్రతి కార్యక్రమంలో దాదాపు వందల మంది ప్రజలు పాల్గొంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను సవివరంగా వివరిస్తున్నామని అర్హులైన ప్రతి ఒక్కరికి ఆ లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో పెండింగ్ 88 గ్రామాలలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్దేశిత గడువు జనవరి 25 లోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గతంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతంగా ఉన్న భూపాలపల్లి నేడు అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. 70శాతం అటవీ స్థిరణంతో ఉన్న భూపాలపల్లి జిల్లా పర్యావరణ సమతుల్యత పాటిస్తూ అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- తాడ్వాయి



నూతనంగా వచ్చిన తాడువాయి ఎస్సై ఎన్ శ్రీకాంత్ రెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ననిగంటి శ్రీకాంత్ రెడ్డి గత ఎన్నో సంవత్సరాలు ఏజెన్సీ మండలాల్లో చేసి చేసి ట్రాన్స్ఫర్ పై వెళ్లి తిరిగి థర్డ్ వైర్ ఏజెంట్స్ కి రావడం సంతోష్కరం అన్నారు. రాబోయే మేడారం మహా జాతరను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విజయవంతం చేసి అధికారుల వనదేవతల దీవెనలు ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, పిఏసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, మాజీ సర్పంచ్ లు ముజాఫర్ హుస్సేన్, బెజ్జూరి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వరావు, డైరెక్టర్లు యానాల సిద్దిరెడ్డి, యాషాడపు మల్లన్న, రంగరబోయిన జగన్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు పీరీల వెంకన్న, నాయకులు సిద్ధబోయిన రాణా రమేష్, పాక రాజేందర్, కారంగుల రాంబాబు మొక్క శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ చైర్మన్ రమణయ్య కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి



ఆత్మ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గం రమణయ్య తండ్రి దుర్గం రామయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పరామర్శించి రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్, సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య, స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, సింగిల్ విండో డైరెక్టర్లు యానాల సిద్ది రెడ్డీ, రంగరబోయిన జగన్, మండల నాయకులు కల్తి రమేశ్, దన్నూరి కొంరయ్య, ఇర్ప నర్సింగ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలి: కేజీకేఎస్

నవతెలంగాణ-పాలకుర్తి



కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారంటీలతో పాటు ప్రత్యేకంగా గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని కేజీ కెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల్నే వెంకట మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో గల గౌడ సంఘం భవనంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను కేజీ కేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగాని నాగన్న గౌడ్, కమ్మగాని రమేష్ గౌడ్ లతో కలిసి ఆవిష్కరించారు. కేజీ కేఎస్ మండల అధ్యక్షుడు మూల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో వెంకట మల్లయ్య మాట్లా డుతూ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, వారి సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో 5 వేలకోట్లు కేటాయించాలని కోరారు. గతంలో కోటి వరాల కింద రాష్ట్రంలో 439 గ్రామాల సొసైటీలకు భూమి ఇచ్చిందని, వాటికి ఫెన్సింగ్ చేయించి, గీత కార్మికుల సొసైటీ భూముల్లో తాటి, ఈత, జిలుగు ఖర్జూర తదితర కల్లు నిచ్చే పొట్టి చెట్లను నాటాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లా గా పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. గీతా కార్మికుల సమస్యలు అన్ని పరిష్కరించి డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మాచర్ల బసవగాని మహేందర్, వడ్లకొండ వెంకటేష్ ,బండి కొండయ్య, సోషల్ మీడియా కన్వీనర్ కమ్మగాని వెంకటేష్ ,గూడ రవీందర్, టి సి ఎస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

నాసిరకంగా ఆర్టీసీ పనులు

- జాతర ఆర్టీసీ పనుల్లో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం !

నవతెలంగాణ -తాడ్వాయి

ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి గిరిజన జాతరైన మేడారం మహా జాతరకు ఒక కోటి 50 లక్షలు భక్తులు వస్తారని అంచనా మేరకు మేడారం జాతరకు ఆర్టీసీ బస్టాండ లో 36.77 లక్షల క్యూ లైన్ పనులు, షెడ్ల నిర్మాణానికి 38 లక్షల రూపాయల పనులు ఆర్టీసీ కేటాయించారు. ఈ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నాణ్యతకు తిలోదాకాలిస్తున్నారు. నాశిరకమైన లేత వెదురు బొంగుల తో నిర్మిస్తున్నారు. మంచి నాణ్యత గల భూములు కొనుక్కుని రాకుండా స్థానికంగా మేడారం అడవుల్లో దొరికే కంక బొంగునే వాడుతున్నారు. మేడారం అడవుల్లోని కంక వనాన్ని కూడా నాశనం చేస్తున్నారని అడవి ప్రేమికులు అంటున్నారు. క్యూలైన్ పనులు షెడ్ పనులు నిర్వహించేటప్పుడు సంబంధిత శాఖ అధికారులు స్థానికంగా ఉండాలి. కానీ ఆర్టీసీ సంబంధించిన ఇంజనీరింగ్ శాఖ అధికారులు లేకుండానే గుత్తేదారు ఇష్టారాజ్యంగా నాణ్యమైన కర్ర తో కాకుండా నాసిరకంగా పనులు నిర్వహిస్తున్నారని భక్తులు మండిపడుతున్నారు. మొత్తం ఆర్టీసీకి కేటాయించిన నిధులను నాశరక పనులు చేసి మమ అనిపించి గుత్తేదారు ప్రజాధనాన్ని కొల్లగొట్టే పనులు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత శాఖ అధికారులు వెంటనే మేడారం ఆర్టీసీ బస్టాండ్ లో నిర్వహించే క్యూలైన్ పనులు షెడ్డు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాసిరకం పనులు





చేస్తున్న కాంట్రాక్టర్ పై తగు చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

సమ్మక్క సారక్క ములుగు జిల్లా కార్ ఓనర్ డ్రైవర్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - ములుగు

జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్ ప్రక్కన కారు యూనియన్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు రేండ్ల సంతోష్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమ్మక్క సారక్క ములుగు జిల్లా కారు ఓనర్ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులుగా మేకల సంజీవ, ఉపాధ్యక్షులుగా బొమ్మగాని భాస్కర్, భోగం కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా లోకుల రాజేష్ సహాయ కార్యదర్శిగా తిప్పని కృష్ణ మాట్ల బద్రి, నల్ల కొమ్మాలరెడ్డి కోశాధికారిగా ఉప్పుల రాజు, మీడియా ఇన్‌చార్జిగా గుగ్గిళ్ళ సుజన్, ముఖ్య సలహాదారులుగా ఎండి రియాజ్ ఆకుల రవి కమిటీ సభ్యులుగా ఆంగోతు సురేష్, కాంతాల సమ్మిరెడ్డి బండ సురేష్, అజ్మీర రాంసింగ్, అజ్మీర కిషోర్ నాయక్ ను



ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నన్నేబోయిన రాజేందర్, ఆంగోత్ రామకృష్ణ, బండ శ్రీను సంఘ, క్రాంతి కుమార్, రౌతు తరుణ్, బొమ్మగాని రాజు తదితరులు పాల్గొన్నారు.



సోమన్న ఆలయానికి రూ.6.84 లక్షల ఆదాయం : ఈఓ

నవతెలంగాణ-పాలకుర్తి

శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో అభిషేకం, వాహన పూజ సామగ్రి సప్లయ్ చేసేందుకు షెడ్యూల్ అమ్మకం ద్వారా రూ.6,60 వేలు,ఇతర వేలం షెడ్యూల్ అమ్మకం ద్వారా రూ.24 వేలు, మొత్తం ఆదాయం రూ.6,84,000 వచ్చినట్లు ఆలయ ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. గురువారం ఆలయంలోని కల్యాణ మండపంలో సీల్డ్ టెండర్ డ్రా నిర్వహించారు.ఈ డ్రాలో 66 మంది షెడ్యూల్ కొను గోలు చేయగా, దేవాదాయ ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.మహేంద్ర కుమార్ డ్రా తీయగా పాలకుర్తి మండల తిరుమలగిరి గ్రామానికి చెందిన కూటికంటి నరేష్ గౌడ్‌టెండర్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ, అర్చకులు, సిబ్బంది, షెడ్యూలు కొనుగోలుదారులు పాల్గొన్నారు.

గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్

నవ తెలంగాణ - జనగామ కలెక్టరేట్

జనగామ మండలం యశ్వంతాపూర్ గ్రామంలోని కేంద్ర గిడ్డంగుల సంస్థ గోదాములను జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్లకు ఇచ్చిన లక్ష్యాలు వెంటనే పూర్తి చేయాలని, గోదాంలో భద్రపరిచేందుకు అన్ని వసతులు సిద్ధంగా ఉన్నాయన్నారు. అక్కడ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై గోదాముల వివరాలను అడిగి



తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ రోజా రాణి, టిఎం సివిల్ సప్లై నాగ శ్రీనివాస ప్రసాద్, సంబంధిత విభాగాల సిబ్బంది, మిల్లర్లు పాల్గొన్నారు.